RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 128 ISSUE NO : 128 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | ఆదివారం,నవంబర్,9,2025 Sunday,November,9,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-




## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా

# వారిది

- గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
- గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం
- ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం హోరా హోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరపున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరపున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది.గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది.


## - వారణాసిలో నాలుగు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభం
## - ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పచ్చజెండా
## - బెంగళూరు, ఖజురహో, సహరాన్‌పూర్, ఢిల్లీకి కొత్త సర్వీసులు
## - ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం, కనెక్టివిటీయే లక్ష్యం



## నాలుగు కొత్త వందే భారత్ రైళ్లను

# ప్రారంభించిన మోదీ

**ఢిల్లీ,:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈరోజు జెండా ఊపి ప్రారంభించారు. బనారస్ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బనారస్-ఖజురహో, లక్నో-సహరాన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ ఎర్నాకులం-బెంగళూరు మార్గాల్లో ఈ కొత్త సెమీ-హైస్పీడ్ రైలు సర్వీసులను ఆయన జాతికి అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మో దీ మాట్లాడుతూ.. ఈ వందే భారత్ రైళ్లు దేశంలో కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా, ప్రజలకు మరింత సౌకర్యవం తమైన ప్రయాణాన్ని అందిస్తా యని తెలిపారు. "వందే భారత్, నమోభారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు



భారతీయ రైల్వేలో ఒక నవశకానికి పునాదులు వేస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దే శాల ఆర్థిక ప్రగతిలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, భారత్ కూడా అదే మార్గంలో వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. బనారస్-ఖజురహో: ఈ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి పుణ్యక్షేత్రాలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఖజురహోతో కలుపుతుంది.
దీనివల్ల ప్రస్తుతం ప్రత్యేక రైళ్లలో పడుతున్న సమయం కన్నా 2 గంటల 40 నిమిషాలు ఆదా అవుతుందని కేంద్ర ప్రభు త్వం ఒక ప్రకటనలో తెలిపింది. లక్నో-సహరాన్‌పూర్: ఈ మార్గంలో ప్రయాణ సమయం సుమారు గంట వరకు తగ్గనుంది. లక్నో, బరేలీ, మొరాదాబాద్, సహరా న్‌పూర్ ప్రయాణి కులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పవిత్ర నగరమైన హరి ద్వార్‌కు వెళ్లేవారికి కూడా ఇది సౌకర్యంగా ఉంటుందని అధికారులు వివరించారు. ఎర్నాకుళం-బెంగళూరు: దేశంలోని రెండు ప్రధాన ఐటీ, వాణిజ్య కేంద్రాలైన ఈ నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని ఈ వందే భారత్ రైలు 2 గంటలకు పైగా తగ్గిస్తుంది.



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వెల్లువెత్తిన

# పుట్టినరోజు శుభాకాంక్షలు


- రేవంత్ కు చంద్రబాబు, స్టాలిన్, సోనియా, రాహుల్, చిరంజీవి, డీకే శుభాకాంక్షలు
- ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పిన సోనియా, రాహుల్ గాంధీ
- పార్టీలకు అతీతంగా నేతల శుభాకాంక్షలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు జరుపుకొం టున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాజకీయ, సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుంచి కాంగ్రెస్ అగ్రనేతల వరకు పలువురు జాతీయ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అభినందనల సందడి నెలకొంది.

## బిజెపికి ఎల్లవేళలా

# ప్రవాసుల ఆదరణ

## జూబ్లీఇల్స్ ఎన్నికల్లోనూ అండగా నిలవాలి
## కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఇద్దరు సభ్యుల బీజేపీ..ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు.

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంటు

# శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ,నవంబర్,08:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వచ్చే డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటు వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ) సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. పార్లమెట్ శీతాకాల సమావేశాల నిర్వహణ విషయంలో కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని వెల్లడించారు. ఈ ఆమోదం ప్రకారం వింటర్ సెషన్ డిసెంబర్ 1న మొదలై డిసెంబర్ 19 వరకు (పార్లమెంటరీ కార్యక్రమాల అవసరాల మేరకు) నిర్వహించబడు తాయని తెలిపారు. ఈ సమావేశంలో కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగను న్నాయి. ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది.
గత సమావేశాల్లో లాగానే ఈసారీ రాజకీయ వేడి రగిలే అవకాశం ఉంది.
ఈశీతాకాల సమావేశాలు 18వ లోక్‌సభకు మరింత కీలకమని, ప్రజా సమస్యలు, దేశ అభివృద్ధి అంశాలపై చర్చ జరిగి, కొత్త చట్టాలు రూపొందే అవకాశం ఉందని రిజిజూ చెప్పారు.
పార్లమెంట్ సమావేశాలు సఫలం కావాలని, ప్రజలకు మేలు చేకూర్చాలని ఆశిస్తున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి తన సం దేశంలో పేర్కొన్నారు.మన ప్రజాస్వామ్యాన్ని బలపరిచేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా, అర్థవంతంగా సాగాలని ఆశిస్తున్నట్లు కిరన్ రిజిజు ఎక్స్ పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను మోడీ సర్కార్ సభలో ప్రవేశపెట్టబోతోంది.
కాగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలి సారి ఈ పార్లమెంట్ సమావేశాలు జరగబోతున్నాయి. అలాగే గత కొంత కాలంగా ఓట్ల చోరీ అంశంపై ఆరోపణలు చేస్తున్న లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల డోస్ పెంచారు.



## రాష్ట్రంలో పెరుగుతున్న..

# చలితీవ్రత

## ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రాష్ట్రంలో చలి తీవ్రత మొదలైంది. గత రెండు రోజులుగా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. దీంతో చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, రంగారెడ్డి జిల్లాలోని షాబాద్‌లో 14.7 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 14.8, శంకర్‌పల్లి 14.9, మొయినాబాద్ 15 డిగ్రీలు, ఆదిలాబాద్‌లోని భీమ్‌పూర్ 15,సంగారెడ్డిలోని జిన్నారంలో 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్?, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్, యాదాద్రి భువనగిరి, జనగామ, పెద్దపల్లి జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువైంది.




# జూబ్లీ ఓటర్లు ఎటూ..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో జూబ్లీహిల్ ఉప ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ప్రచార జోరు పెంచాయి. నవంబర్ 11న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో సిట్టింగ్ స్థానం ని లబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రచారం లో వినూత్న పద్ధతులు అవలంబిస్తోం ది. పవర్ పాయింట్ ప్రజంటేషన్ల ద్వారా కేటీఆర్ గత ఎన్నికల సమయ ంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజల మధ్య ఎండగడుతున్నారు. ఇక అధికార కాంగ్రెస్ ఇక్కడ గెలిచి హైద రాబాద్‌పై పట్టు సాధించాలని భావి స్తోంది. ఇక బీజేపీ కూడా తర్వాత అధికారం తమదే అని నిరూపిచాలం టే.. జూబ్లీహిల్స్ గెలవాలని భావిస్తోం ది. ఈ క్రమంలో ఈ ఎన్నికలు ఇక్కడి ఓటర్లకు కూడా ఓపరీక్షగా మారాయి. జూబ్లీహిల్స్ రెండు సార్లు విజయాన్ని అందుకున్న బీఆర్ఎస్ ఈసారి ప్రజలకు చేసిన అభివృద్ధి పనుల జాబితాను చూపిస్తూ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో ఉంది. రహదారులు, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, ప్రజా సేవల విస్తరణ అనే అంశాలను ప్రధానంగా ప్రచా రంలో వినిపిస్తోంది. పేదలకు అం డగా, ధనికులకు సౌకర్యాలుగా రెండు వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చిన ట్లు చెప్పుకుంటోంది.ప్రస్తుతం రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, జూబ్లీహిల్స్‌లో మాత్రం ప్రత్యక్ష పనుల కంటే విమర్శలపై దృష్టి పెట్టింది.బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేకుండా పోయిందని చెబుతూ ప్రజాభిప్రా యాన్ని ప్రభావితం చేయాలని చూ స్తోంది. గెలిస్తే పనులు చేస్తామని నమ్మకం కల్పించే ప్రయత్నంలో ఉంది. కానీ ఇప్పటిదాకా చేసిన పనుల జాబితా లేకపోవడం ఓటర్లలో చర్చనీయాంశమవుతోంది.బీజేపీ జూబ్లీహిల్స్‌ను తెలంగాణలో ఎదుగుదలకు ప్రారంభ వేదికగా చూస్తోంది. "దేశవ్యాప్తంగా మేము పాలిస్తున్నాం, తెలంగాణలో కూడా ఎదగాలంటే ఈ సీటు అవసరం" అనే నినాదంతో ప్రచారం చేస్తోంది. స్థానిక అభ్యర్థి కన్నా పార్టీ బ్రాండ్ ప్రభావంపై ఆధారపడుతున్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తుంది.ఓటర్ల ముందున్న ప్రధాన ప్రశ్న ? బీఆర్ఎస్ గతంలో చెప్పిన అభివృద్ధి నిజమా, కాదా? కాంగ్రెస్ అధికార పార్టీగా ఉన్నందున నిధుల ప్రాధాన్యం దృష్టిలో ఉంచి ఓటు వేస్తారా? లేక జాతీయ స్థాయిలో ఉన్న బీజేపీకి స్థానికంగా అవకాశమివ్వాలా? అనే మూడు కోణాలు ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల గమ్యాన్ని నిర్ణయిస్తాయి. జూబ్లీహిల్స్ ఓటర్ ధోరణి నగరంలో రాబోయే ఎన్నికల..



## ప్రజల దృష్టి మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి

# తప్పుడు ప్రచారం

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడరని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. హామీల అమలులో సీఎం రేవంత్ వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని పార్టీకార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లా డారు. "ప్రజల దృష్టి మళ్లించేందుకు నాపై, భాజపాపై రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపా కలిసిపోయాయని తప్పుడు ప్రచారం చేశారు. గతం లోనూ ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇలానే చేశారు. నాపై వ్యక్తిగత విమర్శలకు దిగినా.. నేను భయపడను. తెలంగాణ అభివృద్ధి విషయంలో రేవంత్ సర్టిఫికెట్ నాకు అవసరం లేదు. ఈ రాష్ట్ర అభివృద్ధికి భాజపా ఏం చేసిందో ప్రజలకుతెలుసు. ఆరెండు పార్టీల మాదిరి భాజపా అవినీతి, కుటుంబ పార్టీ కాదు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే భాజపాకు తెలుసు. మా పాలనపై చిన్న అవినీతి ఆరోపణ కూడా రాలేదు. ఫేక్ వీడియోలతో మా పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ అభివృద్ధిపై నా వివరణ వినే ధైర్యం కేసీఆర్, రేవంత్‌రెడ్డికి ఉందా? కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. సీఎం రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ ప్రభుత్వం" అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

# లొయోలా అకాడమీలో కన్నుల పండువగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**అల్వాల్, నవంబర్ 08, (తెలంగాణ దిశ) :**1976లో స్థాపించబడిన లొయోలా అకాడమీ తన 49 ఏళ్ల విశిష్ట ప్రస్థానంలో విద్యార్థుల విజయాలు, జ్ఞాపకాలను ప్రేమను పదిల పరచుకుంటూ ముందుకు సాగుతోంది. పూర్వ విద్యార్థులు తమ ప్రయాణాన్ని స్మరించుకుంటూ, ఉత్సాహ భరితమైన వాతావరణంలో ఈ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు తమ కళాశాలను తిరిగి సందర్శించడంతోపాటు కళాశాల ఆవరణ పాత జ్ఞాపకాలతో మునిగిపోయింది. దశాబ్దాల క్రితం విద్యాభ్యాసం పూర్తి చేసినవారు, ఇటీవలే బయటికి వెళ్లిన వారితో కలసి పంచుకున్న స్మృతులు, అనుబంధాలు, స్నేహభావంతో ఈ కార్యక్రమం మరింత ఆహ్లాదకరంగా మారింది. వైస్ చైర్మన్ అండ్ డైరక్టర్ ఫాదర్ సిహెచ్. అమరరావు, ఎస్ జె పూర్వ విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమ్మేళనం సాధారణ సమావేశం మాత్రమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిని సాధించిన లొయోలా పూర్వ విద్యార్థుల విజయాలను స్మరించడానికి, అభినందించడానికి ఒక అద్భుత వేదిక అని తెలిపారు. కరస్పాండెంట్ ఫాదర్ డాక్టర్. ఏ. ఫ్రాన్సిస్ జేవియర్, ఎస్ జె సంవత్సరాలుగా విద్యార్థులతో పంచుకున్న ప్రయాణాన్ని గర్వంగా గుర్తు చేసుకున్నారు. ప్రిన్సిపల్ ఫాదర్ డాక్టర్ ఎన్ బి. బాబు, ఎస్ జె, లొయోలా అకాడమీ ఈరోజు పొందిన ప్రతిష్ఠ, స్థానానికి పూర్వ విద్యార్థుల సేవలు, విలువలు, ప్రతిభలే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా హాజరైన డాక్టర్ సత్యనారాయణ, వి. నందూరి , చైర్మన్ మెంబర్ ప్రసిద్ధ పరిశోధన అభివృద్ధి కన్సల్టెంట్, మాజీ చీఫ్ సైంటిస్ట్, సిఎస్ ఐఆర్, ఐఐసిటీ హైదరాబాద్ (గీతం, ఏఎస్ సిఐ, ఎసిఎస్ఐఆర్ లో విశిష్టమైన శాస్త్రీయ, పరిపాలనా భూమికల్లో సేవలందించినవారు తన విద్యార్థి దశ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, తనను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తనను కళాశాల ఈ గౌరవ స్థాయిలో తిరిగి ఆహ్వానించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. లొయోలా పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు మరియదాస్ పూదోట, లొయోలా జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు కౌశిక్ కాతూరి అసోసియేషన్ కార్యదర్శి మానిక్య రెడ్డి తమ అనుభవాలను పంచుకుంటూ, అకాడమీతో ఉన్న చిరస్థాయి అనుబంధాన్ని ఈ కార్యక్రమంలో ప్రస్తావించారు.

ఈ సందర్భంగా ప్రముఖ పూర్వ విద్యార్థులు సుధీర్ సూరసాని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్ లక్కరాజు ఫణి ప్రకాశ్, డైరెక్టర్–సొల్యూషన్స్ అండ్ సేల్స్, బారేజ్ టెక్నాలజీ సొల్యూషన్స్, దుబాయ్,డాక్టర్టీ. చక్రధర్, ప్రోగ్రామ్ పాలసీ ఆఫీసర్, క్లైమేట్ రెసిలియంట్ అగ్రికల్చర్, యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అగ్రికల్చర్ 1994–97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను ప్రకటించి కళాశాల యూజమాన్యానికి



చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పూర్వ విద్యార్దులను ఆకట్టుకున్నాయి. పూర్వ విద్యార్థులు తమ కళాశాల స్నేహితులను కలుసుకుని ఆనందంగా కళాశాల ప్రాంగణంలో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సమావేశం పాతజ్ఞాపకాలను మళ్లీ నెమరు వేసుకునేలా చేసింది. లొయోలా అకాడమీతో తమ పూర్వ విద్యార్థుల మధ్య ఉన్న బంధాన్ని తెలియజేయడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విజయ్ కుమార్ రెడ్డి, డిగ్రీ, పిజి కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్స్ డా. ఎ.ఎమ్. జోసెఫ్, ఫాదర్ అరుల్ జ్యోతి, ఫాదర్ పీటర్, ఫాదర్ తైనీస్, ఫాదర్ డాక్టర్ తోమాస్ కళాశాల ఉపాధ్యాయులు, స్టూడెంట్ కౌన్సిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మరో సర్జికల్ స్ట్రైక్ అడుగులు..!

ముంబై, : ఈ మధ్య అమెరికా అండ చూసుకొని పాకిస్తాన్ రెచ్చిపోతుంది. పాకిస్తాన్ దేశంలో విస్తారమైన వనరులను అమెరికా కంపెనీలకు కట్టబెట్టడం ఇటీవల విజయవంతంగా పూర్తయింది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఆ సమయంలో పాకిస్తాన్ దేశంలో లభ్యమవుతున్న అరుదైన వనరులను తవ్వే బాధ్యత అమెరికా కంపెనీలకు అప్పగిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అందువల్లే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనతో లంచ్ చేశారు. శ్వేత సౌధంలో ఏకాంతంగా మాట్లాడారు. ఆ తర్వాత పాకిస్తాన్ దేశాన్ని గొప్పగా కీర్తించారు. అమెరికా కంపెనీలు పాకిస్తాన్ దేశంలో అడుగుపెడితే చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే సామ్రాజ్యవాదానికి అమెరికా బలమైన ఉదాహరణ. అటువంటి అమెరికా పాకిస్తాన్లో అడుగుపెడితే.. ఏ ఒక్క సహజ వనరును కూడా వదిలిపెట్టకుండా తవ్వుకొని తీసుకెళ్తుంది. ఇంత బిచ్చం మొహం మీద వేసినట్టు.. పాకిస్తాన్ చేతిలో చిల్లర వేస్తుంది.అమెరికా కంపెనీలు వస్తుండడం.. ట్రంప్ నుంచి బలమైన వర్తమానం అందడంతో పాకిస్తాన్ ఆనందానికి అవధులు లేవు. అందువల్లే మనతో యుద్ధం చేస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. న్యూక్లియర్ బాంబులు ఉన్నాయని.. తమను రెచ్చగొడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరిస్తోంది. అంతేకాదు సింధు నది మీద భారత్ కడుతున్న ప్రాజెక్టులను నేలమట్టం చేస్తామని వార్నింగులు కూడా ఇస్తోంది.. వీటికి సరైన స్థాయిలోనే భారత్ బదులు చెప్పింది. తిక్క తిక్క వేషాలు వేస్తే తోకలు కత్తరిస్తామని హెచ్చరించి. ఇంకోసారి ఇలాంటి లేకి మాటలు మాట్లాడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని గట్టి స్వరంతోనే కౌంటర్ ఇచ్చింది. అయితే ఇప్పుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాకిస్తాన్ కు మరోసారి గట్టి హెచ్చరికలు పంపారు. ఈసారి ఏకంగా భస్మీ పటలం చేస్తామని డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు.

## నాచారంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**నాచారం,నవంబర్ 08, (తెలంగాణ దిశ) :**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి57వ జన్మదిన విడతలు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు విఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురికి దుస్తులు పంపిణీ చేశారు. అనంతర విఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో మాట తప్పని, మడమతిప్పని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. మరోసారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావడం తథ్యమన్నారు. రెండేళ్లలో పేదల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని, రాష్ట్రంలో చక్కని ప్రజా పాలనను అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడాల సంతోష్ రెడ్డి, నర్సింగ్ రావు, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్ ఉద్దిన్, సాయి బాబా, ప్రేమ్ కుమార్ గౌడ్, యాదయ్య, అజీమ్, శ్రీనివాస్ రెడ్డి, ఎర్రకుంట నవీన్, ప్రవీణ్, ఈసుఫ్, శాంతి గార్డెన్ నరేష్, విజయ్, ఫిరోజ్ , రేవంత్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, సద్దాం, మహిళా అధ్యక్షురాలు ఉమ, శాయిని, మమత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఘనంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మల్లాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులునెమిలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో మాట తప్పని, మడమతిప్పని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. మరో సారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావడం తథ్యమన్నారు. రెండేళ్లలో పేదల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని, రాష్ట్రంలో చక్కని ప్రజా పాలనను అందిస్తున్నారని ఆయన అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

(మల్లాపూర్, తెలంగాణ దిశ)

## బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలి





**జూబ్లీహిల్స్, నవంబర్ 08, (తెలంగాణ దిశ) :**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా పోలింగ్ స్టేషన్లు 304, 305 పరిధిలోని విష్ణు స్పెండర్ అపార్ట్ మెంట్ ప్రాంగణంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ పాల్గొని వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆమరీష్‌రావు (కార్డియోవాస్కులర్ నిమ్స్‌హాస్పిటల్), డాక్టర్ గీత నాగశ్రీ (ఆంకాలజిస్ట్, కేర్ హాస్పిటల్) మరియు అపార్ట్ మెంట్ వాసులతో పరస్పర సంభాషణ జరిపారు. సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కీర్తిశేషులు మాగంటి గోపీనాథ్ ప్రజా సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ప్రజల అభివృద్ధికి అంకితభావంతో సేవ చేయాలనుకుంటున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించుకోవాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతోనే బలమైన నాయకత్వం సాధ్యమని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో వాసవి భువన అపార్ట్‌మెంట్ వాసులు ధీరజ్, సురేంద్రనాథ్, మురళి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న అశోక్ నగర్ బస్సు షెల్టర్






కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ బస్సు షెల్టర్ శిథిలావస్థకు చేరుకుంది. ఏదైనా ప్రమాదం జరగక ముందే బస్సు షెల్టర్ కూల్చివేసి దాని స్థానంలో కొత్తది నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు విక్టర్ జోషి కోరారు.

– (మల్లాపూర్, తెలంగాణ దిశ)

## టి-సాట్ లో ఘనంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**మాదాపూర్, నవంబర్ 08, (తెలంగాణ దిశ) :**తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు టి–సాటలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి–సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ మాస పత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కోడూరు శ్రీనివాసరావు, టి–సాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎండి. సాధిక్,జనరల్ మేనేజర్ లింగారెడ్డి, వ్యవసా య కమిషన్ ప్రజాసంబంధాల అధికారి కంచె రాజు, సీనియర్ జర్నలిస్టులు కొండల్ గౌడ్, గంటా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం ఖాయం

### - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**జూబ్లీహిల్స్,నవంబర్ 08, (తెలంగాణ దిశ) :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా శనివారం బోరబండ డివిజన్ లో 333, 322 బూత్ ఇంచార్జీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ చేపట్టిన ప్రచారంపై సమీక్షించారు. బూత్ స్థాయిలో ప్రచారంలో భాగంగా చేపట్టాల్సిన అంశాలను చర్చించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు ఖదీర్ భాయ్, స్థానిక బూత్ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చక్రిపురంలో డ్రైనేజ పనుల పరిశీలన

**చర్లపల్లి, నవంబర్ 08, (తెలంగాణ దిశ) :**చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురంకాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రూ. 3. 50 లక్షల నిధులతో మంజూరు చేసిన డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కాంటెస్టెడ్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్ కాలనీ అధ్యక్షులు పండు ముదిరాజ్ తో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం కావడం సంతోషకరమని కాలనీ వాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకు రాఘవ రెడ్డి, అశోక్, జగన్మోహన్ రెడ్డి, సహదేవ గౌడ్, భాస్కర్ రెడ్డి, యాకయ్య సంతోష్ గుప్తా, నాగరాజు గుప్తా, వెంకటేష్ గుప్తా, తన్నీరు వెంకటేశం, ఆర్. రాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## అనర్థదాయకం!

సామాన్యులకు ఎంతోకొంత ఊరటగానున్న ఆరోగ్యశ్రీ పథక సేవలను, రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం అనర్థదాయకం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను కలిపి హైబ్రిడ్ మోడ్‌లో యూనివర్సల్ హెల్త్ పాలసీని రూపొందించాలని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో అది జనాన్ని వైద్య ఆరోగ్య సేవలకు దూరం చేయడమే అవుతుంది. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాలకు బీమా కంపెనీ ద్వారా కుటుంబానికి ఏడాదికి రూ. 2.5 లక్షల వరకు, ఆపైన ఖర్చయితే ట్రస్టు ద్వారా రూ. 25 లక్షల వరకు కవరేజ్ ఉంటుందన్నది ప్రచారానికి బాగానేవుం టుంది. దారిద్ర్య రేఖకు ఎగువున ఉన్న కుటుంబాలకు ఏడాదికి రూ. 2 నుంచి 5లక్షల వరకు బీమా కవరేజ్‌ను అందిస్తామనీ ఇదంతా కలిపి యూనివర్సల్ హెల్త్ కవరేజి అని సర్కారు నమ్మబలుకుతోంది. రాష్ట్ర విభజన అనంతరం 2015-16ల్లో ఎపిఎల్ కుటుంబాలకూ హెల్త్ కవరేజి అని ప్రచారం చేసి ప్రీమియంలు కట్టించుకున్నారేకానీ ప్రజలకు లబ్ధి చేకూరిన దాఖలాల్లేవు. తాజా పథకం ద్వారా 3257 రకాల వైద్య సేవలు అందజేస్తారని, ప్రతి రోగికి ఒక క్యూఆర్ కోడ్ ఇచ్చి అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్న అమాత్యుల మాట నీటిమీద రాతగానే మిగిలిపోవచ్చు. రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించగా తొలి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల కళాశాలలో అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వైద్య కళాశాలలు నైపుణ్యానికి, నాణ్యతకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తాయి. ప్రైవేటు యాజమాన్యాలు మెరిట్ పక్కనబెట్టి సంపన్నులకే సీట్లు ఇస్తాయి కనుక పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్యవిద్యకు దూరం అవుతారు. వ్యాపార దక్పథం ముందుకు వచ్చి పేదలకు వైద్యం అంద ుబాటులో లేకుండా పోతుంది. వైద్య ఆరోగ్య రంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండడం సరైనదని అనేక దేశాల్లో నిరూపితమైంది. యుకె, నెదర్‌ల్యాండ్స్ ఇంకొన్ని స్కాండినేవియన్ దేశాల్లో ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నడుస్తోంది. ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే! ప్రభుత్వ వైద్యం బలపడి ఉచితంగా అందిస్తేనే అది సాధ్యమవుతుంది. ప్రైవేట్ ఇన్సూరెన్సు కంపెనీలు వ్యాపారం చేస్తాయే కానీ సేవ చేయవు. అనర్థదాయకమైన ఈ నిర్ణయాలను ఉపసంహరించుకొని ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ఆరోగ్య సేవలను కొనసాగించాలి. సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజీల్లో ఉన్న రిజర్వేషన్ సీట్లలో సగం సీట్లను లక్షలకు అమ్ముకునే జిఓ 107, 108ని రద్దు చేయాలి. ఇదిలావుండగా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉల్లంఘించి ప్రైవేటు పంప్డ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టుకు అనుమతులిచ్చిన ప్రభుత్వం గురువారంనాటి క్యాబినెట్ సమావేశంలో వాటి సామర్థ్యం పెంచడం, నీటి కేటాయింపులను కూడా చేయడం దారుణం. జలవనరుల శాఖ మార్గదర్శకాలు, లభ్యతకు అనుగుణంగా కేటాయింపులకు ఆమోదం తెలిపామని చెబుతున్నా ఆచరణలో నదుల్లోని నీటిని విద్యుత్ ప్రాజెక్టులే పొందుతాయి కనుక దిగువనున్న ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కడప జిల్లా కొండాపురం మండలంలో చింత గ్రీన్ ఎనర్జీ కొప్పోలు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు ఏకంగా గండికోట రిజర్వాయర్‌ను లోయర్ రిజర్వాయర్‌గా ఉపయోగిం చడానికి ఆమోదం తెలపడం ప్రమాదకరం. గత వైసిపి ప్రభుత్వ పెద్దలు లంచాలు బొక్కి ఒప్పందాలు చేశారని అమెరికాలో కేసులు వచ్చిన సెకి చేసిన సత్యసాయి జిల్లా ముత్తుకుంట గ్రామంలో రూ. 800 కోట్ల ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపడం ద్వారా ఇప్పుడు కూడా గత పాలకుల విధానాలే కొనసాగు తున్నాయని చెప్పడమే అవుతుంది. సామాన్యులకు అందే వైద్య ఆరోగ్య సేవలను వారికి దూరం చేసి అ దాని అంబానీ వంటి కార్పొరేట్లకు కాసులు కురిపించే విధానాలను ప్రభుత్వం విడనాడాలి. అటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే రాష్ట్ర ప్రజలకు హాని జరగడమేగాక ప్రభుత్వానికి కూడా రాజకీయంగా చేటు కలగవచ్చు

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

# దుబ్బ రూప మృతి పార్టీకి తీరని లోటు

## దుబ్బ రూపకు కన్నీటి వీడ్కోలు...! - సంతాపం తెలిపిన ప్రముఖులు...







**నల్లగొండ, నవంబర్ 08, (తెలంగాణ దిశ) :** నల్లగొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప బ్రెన్ డెడ్ తో మృతి చెందారు. శనివారం నల్గొండ ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. నల్లగొండలోని తన నివాసంలో శుక్రవారం ఉదయం అస్వస్థతకు గురైన ఆమెను వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. అయితే.. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులు అవయవ దానం చేశారు. రూప మరణంపై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం ఎంతో ఉత్సాహంగా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రూప ఆకస్మిక మరణంతో కాంగ్రెస్ శ్రేణులు విషాదంలో మునిగి పోయాయి. శనివారం జరిగిన అంత్యక్రియలుకు మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామాక్షి, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు, రాష్ట్ర జిల్లా మహిళా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మహిళా కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జీ కామాక్షి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ లో ఎంతో చురుకుగా వ్యవహరించే దుబ్బ రూప మృతి కలచి వేసిందన్నారు. దుబ్బ రూప మృతి మహిళా కాంగ్రెస్ కు తీరని లోటని అన్నారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబ ఆదేశాల మేరకు అంత్యక్రియలకు హాజరై ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించినట్లు తెలిపారు. మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు మాట్లాడుతూ దుబ్బరూప అకాల మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన దుబ్బ రూప ఎంతో భవిష్యత్తు ఉన్న నాయకురాలని అన్నారు. రూప మరణించడం చాలా విచారకరమని, ఈ రోజు ఆమె మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. దుబ్బ రూప ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మహిళా కాంగ్రెస్ తరపున ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన జిల్లా అధ్యక్షురాళ్లు నీలం పద్మ, గోపగాని మాధవి, పమేనా శ్రీ జ్యోతి, శంభుల ఉషశ్రీ, పుస్తకాల కవిత, బడికె ఇందిర, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు సుగుణరెడ్డి, సుకన్య, రజిత, నిర్మలారెడ్డి, కుమారి, లక్ష్మమ్మ, శ్రీలత, కావ్య శ్రీ, నాగమణి, రెడ్డి. శైలజ, నల్గొండ బ్లాక్, మండల, టౌన్ అధ్యక్షురాళ్లు, మహిళలు పెద్ద ఎత్తున దుబ్బ రూప అంత్యక్రియలకు హాజరయ్యారు. దుబ్బ రూప కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు.





# ఏఎస్ రావునగర్ లో ఘనంగా...

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**ఏఎస్ రావునగర్, నవంబర్ 08, (తెలంగాణ దిశ):** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని రాధికా చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో మాట తప్పని, మడమతిప్పని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. మరో సారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావడం తథ్యమన్నారు. రెండేళ్లలో పేదల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని, రాష్ట్రంలో చక్కని ప్రజా పాలనను అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, బొజ్జరాఘవరెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, పార్టీ నాయకులు పెద్ది నాగరాజు, పాకాల రాజు, అజీజ్, పెద్ది శ్రీనివాస్, మేదరి రామలింగం, ఎస్ శ్రీకాంత్ రెడ్డి, అనిల్ కుమార్, భద్రగామ నరసింహ, తాళ్లపల్లి సందీప్ గౌడ్, సింగం కిరణ్, చిందం బాల్ నరసింహ, కె. విజేందర్ ఎస్ ఎం సాహెబ్,ఎస్ కె. సలీం, జి. ఎస్ ఎన్ రావు, ఎస్ఎంపీరా దస్తగిరి అల్లాలి బక్షి మస్తాన్ సాహెబ్, ఎస్ఎం ఇబ్రహీం, ఎస్ కె. సుభాని, ముత్తు, ఎస్ కె. అక్బర్, ఎస్ ఏ. రెహమాన్, రహమతుల్లా, ఎస్ కె. జానీ, కె. సంజీవరెడ్డి, హెచ్. రాజు, పద్మ, ఎస్ఏ బషీర్, ఉషారాణి, సంధ్య, రాణి, నిర్మల, పద్మ, లక్ష్మి, రాధా తదితరులు పాల్గొన్నారు.




# బోనస్ అడ్డంకులకు చెక్.!

**నిజామాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఇచ్చిన ఎన్నికల హామీలలో కీలకమైనది వరిలో సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ అందించే పథకం. అయితే ఈ పథకం అమలులో ఆలస్యం అవుతోంది. గత యాసంగిలో ధాన్యం కొనుగోలు చేసి ఆరు నెలలు గడుస్తున్నా.. సన్న ధాన్యం బోనస్ డబ్బులు నేటికీ పూర్తిగా చెల్లించలేదు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొద్ది మంది రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ అయ్యాయి. సుమారు 90 శాతం రైతుల ఖాతాల్లో ఈ బోనస్ డబ్బులు ఇంకా జమ కాలేదు. దీనికి ప్రధాన కారణం సన్న వడ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని ప్రమాణాల పాటించకపోవడమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ హామీకి రైతుల్లో విశేష స్పందన లభించింది. అయినప్పటికీ..

బోనస్ సొమ్ము ఖాతాల్లో జమ కాకపోవడంపై రైతుల్లో అసంతృప్తి నెలకొంది. సన్న వడ్లు పండించినప్పటికీ.. నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపో వడం వల్ల కొంతమంది రైతులకు బోనస్‌లు జమ కావడం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు.రైతులు బోనస్ పొందాలం టే ధాన్యం నాణ్యత విషయంలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలి. వడ్ల గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి సరిగా ఉండాలి. గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, వెడల్పు 2 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండాలి. గ్రెయిన్ కాలిపర్ మెషీన్‌తో కొలిచినప్పుడు.. వడ్ల పొడవు, వెడల్పుల నిష్పత్తి 2.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండే ధాన్యానికి మాత్రమే బోనస్ కోసం ప్రాధాన్యం ఇస్తారు.

ఈ కొలతల నిబంధనలు సరిగా లేకపోతే.. ఆ ధాన్యాన్ని సన్నవడ్ల రకంగా గుర్తించడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. దీనివల్ల బోనస్ డబ్బులు రైతులకు చేరడం లేదు. సరైన సన్నవడ్ల దిగుబడి పొందాలంటే.. విత్తనాల ఎంపికలో రైతులు తప్పక జాగ్రత్త వహించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం.. తెలంగాణలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు మొదలైన సందర్భంగా.. రైతులు తమ పంట నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకుని.. బోనస్‌కు అర్హత పొందేలా ప్రయత్నించాలని ప్రభుత్వం సూచిస్తోంది.

# కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన**

**- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్,తెలంగాణ దిశ:** కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ జిల్లా కంచుకోట అనీ,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్కు కంచుకోట అని ముఖ్యమంత్రి తెలిపారు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి స్వగృహంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించారు. అన్ని అంశాలను ముఖ్యమంత్రి సావధానంగా విన్నారు. కరీంనగర్ ప్రజలు పార్టీ క్యాడర్ తో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మమేకమవుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని రాజేందర్ రావు వివరించారు. అదేవిధంగా కరీంనగర్లోవినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయనీ నగరంలో దాదాపు అన్ని మండపాలం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించానని ముఖ్యమంత్రితో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 30 కోట్ల ఉచిత విద్యుత్తును వినాయక మండపాలకు అందించడం రాష్ట్ర చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందని తెలిపారు. ఉచిత విద్యుత్ అంశం రాష్ట్ర ప్రభుత్వానికి మంచి మైలేజ్ ఇచ్చిందని ప్రజల్లోనూ మంచి గుర్తింపు వచ్చిందని వివరించారు. రాబోయే దసరా ఉత్సవాలను కూడా ప్రత్యేకంగా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా చర్యలు తీసుకుంటామని రాజేందర్ రావ్ పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజల కష్టసుఖాల్లో నిత్యం మమేకం అవుతున్నాననీ ప్రజల కూడా ఎంతో ఆత్మీయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకుంటున్నారని, ప్రజల సహకారం కూడా మర్చిపోలేనని ముఖ్యమంత్రికి వివరించారు. ఒక ప్రణాళిక ప్రకారం స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కష్టపడి పని చేస్తున్నామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్తను సన్నద్ధం చేస్తున్నామని వివరించారు. మీ యొక్క ఆశీర్వాదంతో కరీంనగర్లో ముందుకెళ్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని రాజేందర్ రావు ముఖ్యమంత్రితో చెప్పారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా పై ప్రత్యేకంగా పోస్టర్లు ముద్రించి ప్రజలకు అవగాహన కల్పించామనీ, ప్రజల నుంచి కూడా మంచి సానుకూల స్పందన వ్యక్తం అయిందని ముఖ్యమంత్రికి రాజేందర్ రావు వివరించారు. అన్ని విషయాలను సావధానంగా విన్న ముఖ్యమంత్రి రాజేందర్రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కరీంనగర్లో కష్టపడి పని చేయండి.. పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి.. అని వెన్నుతట్టి ముఖ్యమంత్రి చెప్పారు. కరీంనగర్ అభివృద్ధి లక్ష్యంగా తాను ముందుండి ప్రత్యేక దృష్టి పెడతానని పేద ప్రజల కు అండగా ఉంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కరీంనగర్లో గణేష్ నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా సాగాయని అధికారులు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అభినందనీయమని రాజేంద్ర రావు ఆనందం వ్యక్తం చేశారు. మంచి ప్రణాళిక తో ముందుకు వెళ్తున్న రాజేందర్రావుకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇదేవిధంగా ముందుకెళ్తూ కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాజేందర్రావుకు ముఖ్యమంత్రి సూచించారు. కరీంనగర్ నగర అభివృద్ధిపై సైతం ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి కోరగా సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన సైతం మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కరీంనగర్ను తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామనీ, త్వరలోనే కరీంనగర్ కు వస్తానని రాజేందర్రావుతో ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

**బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు**

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణుల ను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని దుయ్యబట్టారు.

రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేకుండా తమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచా యతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3 వేల కోట్లు- ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

# అదికర్మయోగి అభియాన్ మిషన్ ను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి,తెలంగాణ దిశ:** ఆది కర్మయోగి అభియాన్ మిషన్ ను గ్రామస్థాయిలో మూవ్ మెంట్ లాగా అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి కార్యాలయంలో ఆది కర్మయోగి అభియాన్ మిషన్ పై మిషన్ భగీరథ, విద్య, వైద్య, డిఆర్డిఓ, గిరిజన సంక్షేమ, మహిళా సంక్షేమ, అటవీ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ ప్రాసెస్ ల్యాబ్ అవగాహన సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో కాటారం, పలిమెల, మహా ముత్తారం, మహాదేవపూర్ మండలాల్లోని 37 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతిష్టాత్మకమైన సుపరిపాలనకు 17 శాఖల సమన్వయంతో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అవగాహన పొందిన సిబ్బంది గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టబడిన ఈ పథకాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన, సేవల్లో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో చేపట్టారని తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా పనిచేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యామని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. కలిగి ఉండాలని, ఏదేని సమస్య వస్తే ఇది నా శాఖకు సంబంధించినది కాదన్న ధోరణిలో వ్యవహరించొద్దని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఒక శాఖ దృష్టికి వచ్చినట్లయితే ఆ శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.

# నీళ్లు పుష్కలం.. కాల్వ అధ్వానం..!



ఎల్కతుర్తి : వృథాగా పోయే వాగు నీటిని గొలుసుకట్టు చెరువులకు మళ్లించాలన్న రైతుల సంకల్పం మూడు రోజుల ముచ్చటగానే మిగిలిపోయింది. బీఆర్ఎస్ హయాంలో కోట్లు వెచ్చించి నిర్మించిన మాటు కాల్వ (ఫీడర్ ఛానెల్) ఒక్క భారీ వర్షానికే ఐదారు చోట్ల గండ్లు పడి, పూడికతో నిండిపోయింది. శాశ్వత నీటి కరువును తీరుస్తుందని భావించిన ఈ కాల్వ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనికిరాకుండా పోయింది. కాల్వను పునరుద్ధరిస్తే ఆరు చెరువుల కింద దాదాపు రెండు వేల ఎకరాల ఆయకట్టు రైతులకు లాభం కలిగే అవకాశం ఉంది.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం, హసన్‌పర్తి మండలం అన్నసాగర్ గ్రామాల సరిహద్దులో పెద్ద వాగు ప్రవహిస్తోంది. ధర్మసాగర్ రిజర్వాయర్ మత్తడి నీరు, ఇనుపరాతి గుట్టల్లోని జాలు నుండి వచ్చే నీరు, పలు గొలుసుకట్టు చెరువుల మత్తడి నీళ్లు పెద్దవాగు గుండా ప్రవహించి కమలాపూర్ మండలం శనిగరం వాగులో, అటు నుండి మానేరు వాగులో కలుస్తాయి. ఏడాదిలో దాదాపు ఐదు నెలల పాటు ఈ వాగు ప్రవాహం కొనసాగుతుంది.

వాగుపై చెక్ డ్యాం..: వృథా నీటికి అడ్డుకట్ట కట్టి గొలుసుకట్టు చెరువులకు మళ్లించేందుకు 1985లో అప్పటి ఇంజినీర్లు అన్నసాగర్%-%ఎల్కతుర్తి శివారులో వాగుకు అడ్డుగా చెక్ డ్యాం (మాటు) నిర్మించి ఎల్కతుర్తి వైపు షటర్లు బిగించారు. అక్కడి నుండి కాలువ ద్వారా బోడికోని కుంట, మల్లన్నకుంటను కలుపుతూ ఎల్కతుర్తి ఊర చెరువు వరకు తవ్వారు. కానీ, గతంలో కురిసిన భారీ వర్షాలకు కాల్వ తెగిపోయింది. బీఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన తరువాత మిషన్ కాకతీయలో భాగంగా కాల్వ పునరుద్ధరణకు నిధులు కేటాయించింది.

కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం..: చెక్ డ్యాం నుండి ఎల్కతుర్తి ఊర చెరువు వరకు 2.4 కిలోమీటర్ల మేర కాలువ, మధ్యలో మూడు బ్రిడ్జిలు, రెండు చోట్ల షటర్లతో పాటు ఎల్కతుర్తి చెరువులో పూడికతీత, మత్తడి, తూము, బతుకమ్మ విగ్రహం, బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయడానికి రెండున్నర కోట్లు విడుదలయ్యాయి. బీఆర్ఎస్ నేత బినామీ అయిన ఓ కాంట్రాక్టర్ ఈ పనులను చేపట్టాడు. మాటు నుండి ఉన్న కాల్వకు రెండు వైపులా కట్ట పోవాల్సి ఉన్నా, ఒకవైపు మట్టి పోసి, మరోవైపు వదిలేశాడు. వర్షాలు కురిసిన సమయంలో వచ్చిన వరద నీరు ఈ కాలువలోకి చేరి ఎక్కడికక్కడ కట్ట తెగిపోయింది. కాలువనిండా పూడిక చేరింది. కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేయడంతో కాల్వ పనికిరాకుండా పోయింది. కాల్వలో తుమ్మ, తుంగ మొలిచి నీళ్లు వెళ్లలేని పరిస్థితి వచ్చింది.

చందాలు వేసుకొని..: గత ఏడాది వాగు నీటిని ఎల్కతుర్తి, చింతలపల్లి రైతులు పొలాలకు మళ్లించుకునేందుకు తలా కొంత చందాలు వేసుకున్నారు. వీరికి ఎల్కతుర్తి ముదిరాజ్‌లు తోడై సంఘం నుండి కొన్ని డబ్బులు వెచ్చించి జేసీబీ సాయంతో తాత్కాలిక మరమ్మతులు చేసి చెరువులు నింపారు. కాల్వకు మోటార్లు వేసి రైతులు పంటలు పండించుకున్నారు. కానీ, ప్రస్తుతం కాల్వ నిరుపయోగంగా మారి చెత్త, చెదారంతో నిండిపోయింది.

రెండు వేల ఎకరాలకు నీరు..: పెద్దవాగు గుండా మానేరులో కలిసే నీటిని చెక్ డ్యాం ద్వారా మళ్లిస్తే ఎల్కతుర్తి, సూరారం, దండేపల్లి గ్రామాలలో ఆరు గొలుసుకట్టు చెరువులు నిండే అవకాశం ఉంది. అలాగే ఎల్కతుర్తి, చింతలపల్లి గ్రామాలలో నీటి కరువు తీరుతుంది. ఆయా గ్రామాల్లో భూగర్భజలాలకు కొదువ ఉండదు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి కాల్వను పునరుద్ధరించాలని, సీసీ లైనింగ్ వేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# రాష్ట్రంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

**-ఆస్ట్రేలియా డికన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో ఏర్పాటు**

**-మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై సంతకాలు**



**మంథని,తెలంగాణ దిశ:** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం తో 'ఏఐ' సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేసేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ 'డికన్ విశ్వవిద్యాలయం' ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్(ఎల్ వోఐ)పై డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో డికన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా సంతకాలు చేశారు.అనంతరం ఈ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్పిడి చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూఅంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా ఏఐ రంగంలో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. ఏఐలో నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు డికన్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకున్నాం. ఇది కేవలం లాంఛనప్రాయ ఒప్పందం కాదు. రాబోయే రోజుల్లో కీలక రంగాల్లో తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య ద్వైపాక్షి సంబంధాల మెరుగుదలకు దిక్సూచీగా మారుతుంది. సమాజానికి ఉపయోగపడే అత్యాధునిక ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశోధనలు, వ్యవస్థాపకతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని వివరించారు. ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ రంగాల్లో ప్రపంచానికి అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తెలంగాణ నుంచే అందించాలని లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీ సంయుక్తంగా నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఏఐ కోర్సులకు రూపకల్పన చేసి, ఇక్కడి యువతకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణనిస్తాయి. మన ఏఐ స్టార్టప్ సంస్థలు అంతర్జాతీయ మార్కెట్ లో తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వ వ్యాప్తం చేసేలా ఆస్ట్రేలియా నిపుణులు మార్గదర్శకత్వం చేస్తారు అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఏఐ కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాకుండా, సమ్మిళిత వృద్ధికి, మానవాభివృద్ధికి ఒక శక్తివంతమైన సాధనంగా మార్చేలా మా ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తోంది. ఈ లక్ష్య సాధనలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ మార్గదర్శిగా మారుతుంది. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గవర్నెన్స్ తదితర రంగాల్లో ఏఐ వినియోగాన్ని పెంచి పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించేలా సంయుక్త పరిశోధనలు నిర్వహిస్తాం. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొనేందుకు కృషి చేస్తాం అని ఆయన తెలిపారు.

## అందుకే ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాం

**-డికన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్**

ఏఐలో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయం. ప్రజల శ్రేయస్సు కోసం సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన ఏఐ పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతోనే భారత్ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం. ఇందుకోసం తెలంగాణ అన్ని రకాలుగా అనుకూలంగా ఉందని గుర్తించాం. అందుకే ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చామని డికన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కాన్సూల్ జనరల్(ఆస్ట్రేలియన్ కాన్సూలేట్- జనరల్ బెంగళూరు) స్టీవెన్, కాన్సూల్ ఆండ్రూ కాలిస్టర్, ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కమిషనర్ వికా సింగ్, పొలిటిల్ అండ్ ఎకానమిక్ రీసెర్చ్ ఆఫీసర్ రంజని మాధవన్, డికన్ యూనివర్సిటీ ప్రతినిధులు రౌనీత్ పాహ్వా, ప్రియాంక సింగ్, గాయత్రి వేద్ నారాయణన్ తదితరులు పాల్గొన్నారు.

# దండిగా ఎరువులు ఎంటే ఎందుకు ఇవ్వరు?

**క్యూ లైన్లలో రైతులు పడిగాపులు పడుతుంటే చోద్యమా?**

**ఎరువు కోసం ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన**

**ఏలూరు,తెలంగాణ దిశ:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఎరువులను సక్రమంగా అందించాలని, బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్మకాలను అరికట్టాలని, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతుల సమస్యలు తీరేంతవరకు పోరాడుతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతుల కష్టాలను తీరుస్తామని, రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత రైతులు పడుతున్న కష్టాలను ఇబ్బందులను తొలగించడానికి ఏమాత్రం ప్రయత్నం చేయడంలేదని విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు ఎండనక, వాననక ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు పడుతున్నారని,పెద్ద వయసు కలిగిన రైతులు క్యూ లైన్లలో నిలబడలేక చెప్పులు, కర్రలు, గొడుగులు, క్యూ లైన్లో పెట్టి ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం,అధికారులు ఇవేమి పట్టనట్లు వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తా వంద రూపాయలు అదనంగా, డీఏపీ బస్తా రెండు వందల అదనంగా నల్ల వ్యాపారుల విక్రయిస్తుంటే ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.నానో ఎరువులను వాడుకోవాలని చెబుతున్న ప్రభుత్వం మాటలు వింటే రైతులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నానో ఎరువుల కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మ-క్కై-÷-క కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తుందా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరి పంట వేయవద్దని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడవద్దని చెప్పడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటు-వంటి వ్యాఖ్యల వలన రైతాంగానికి, వ్యవసాయానికి తీవ్ర నష్టం జరిగే పరిస్థితి ఉందని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటు-న్న ఎరువుల కొరత సమస్యను పక్కదారి పట్టించే విధంగా మాట్లాడడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే విధంగా అధికారులను సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటు-న్న ఎరువుల కొరతను నివారించే ప్రయత్నం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి తక్షణమే యూరియా,డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.??సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎరువుల కొరత వలన అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఎరువులను సరిపడా అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు అన్ని ఎమ్మార్వో కార్యాలయాలు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు ఎరువులు సరిపడా ఉన్నాయని చెబుతున్నా రాష్ట్రంలోని రైతులు క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్న విషయం అధికారులు దృష్టికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. క్యూలైన్లలో రైతులను నిలబడవద్దని చెబుతున్న ప్రభుత్వం ఇంటింటికి అందించే కార్యక్రమం ఏమన్నా చేపట్టారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులను వినియోగించాలని చెబుతుంటే రైతులు మాత్రం నానో ఎరువుల వలన పంట దిగుబడి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం అధికారులు పరిశీలించాలని తెలిపారు. కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించడం ద్వారా నానో ఎరువులను వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో 70 శాతం మాత్రమే వ్యవసాయం సాగు చేస్తున్నారని అటు-వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే యూరియా,డిఏపి అధికంగా ఉండాలి గాని కొరత ఎలా వచ్చిందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. 30శాతం సాగు తగ్గినప్పటికీ ప్రభుత్వం ఎరువులను అందించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉందా అని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న యూరియా,డిఏపి లను అరికట్టి కూటమి ప్రభుత్వం తక్షణమే రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత సమస్యను నివారించాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా వ్యాప్తంగా రైతులు ఎరువుల కోసం పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలకు ఇప్పుడు చేస్తున్న పాలనకు పొంతన లేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థాయి నుండి అధికారులు అందరూ రైతులకు ఎరువుల కొరత లేదని అబద్ధాలను చెబుతున్నారని క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటూ రైతులకు యూరియా, డిఏపి అందుబాటులో లేదని తెలిపారు. గత పది రోజులుగా జిల్లా కలెక్టర్ పదే పదే జిల్లాలో ఎరువుల కొరత లేదని చెబుతున్నప్పటికీ జిల్లాలో అనేకచోట్ల రైతులు ఎరువులు కోసం క్యూ లైన్ లలో పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎరువుల కొరత లేనప్పుడు జిల్లా ఇన్చార్జి మంత్రి గారు ఈరోజు ప్రత్యేకించి సమావేశం ఎందుకు ఏర్పాటు- చేశారని ప్రశ్నించారు. అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పకుండా రైతులకు సకాలంలో యూరియా డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసీల్దార్ గాయత్రికి వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ

ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, కొల్లూరి సుధారాణి, కొండేటి రాంబాబు, కొండేటి బేబీ, ఎంఏ హకీం, ఏరియా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, తమ్మిశెట్టి రమణయ్య, దాసిపల్లి ఆదినారాయణ, గుంజే శ్రీను, దాచేపల్లి ఎర్రయ్య, వెదురుపర్తి శారద,షరీఫ్,ముదపాక ధనలక్ష్మి, ముదపాక సత్యనారాయణ,తోట సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులకు భయపడొద్దు

**- చట్టాలను సద్వినియోగపర్చుకోండి**

**- జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించండి**

**- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల**

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ:** లైంగిక వేధింపులకు గురైే నప్పుడు మౌనం వహించాల్సిన అవసరం లేదని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిజి. అఖిల తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ మరియు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, లైంగిక వేధింపుల నివారణ చట్టాలపై సమావేశం నిర్వహించారు. పట్టణంలోని సంఘమిత్ర కాలేజీలో జరిగిన కార్యక్రమంలో జడ్జి అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పురుషులతో సమానంగా మహిళలకు కూడా చట్టాలు ఉన్నాయని తెలిపారు.

ఎవరికైనా ఆపద సంభవిస్తే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి మల్లీశ్వరి, సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మహిళా సాధికారత కోఆర్డినేటర్ బి. అనూష, చైల్డ్ హెల్ప్లైన్ కోఆర్డినేటర్ జి. తిరుపతి, సఖి అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, మమతా, సురేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ బంధంలో దళపతి!



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ బంధంలో చిక్కుకున్నట్లే కనిపిస్తుంది. తన రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే తనకు రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయత స్థితిలోకి కేసీఆర్ వెళ్లారనే అనుకోవాలి. ఎందుకంటే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసినంత మాత్రాన కవిత చేసిన ఆరోపణలు పార్టీని బాగా డ్యామేజీ చేశాయి. ఒకప్పుడు చాణక్యుడిగా, వ్యూహాలను రచించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్న కేసీఆర్ కనీసం తన కుటుంబ సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేగు బంధంతోటే ఆయన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారని ఖచ్చితంగా అర్థం చేసుకోవచ్చు. మిగిలిన నేతలను పార్టీకి పంపించిన కేసీఆర్ కవిత విషయంలో ఒక అడుగు వెనక్కు వేసినట్లే అవుతుంది... నిజానికి ఇకపై ఏ జరిగే ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ దే విజయం అని భావించారు. తాను ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్నప్పటికీ తనపట్ల ఆదరణ, ఇమేజ్ చెక్కు చెదరలేదని నమ్మారు. కానీ కవిత ఇష్యూతో ఆ నమ్మకం సడలిపోయింది. ఒకవైపు అనారోగ్యం, మరొకవైపు కుటుంబ పరంగా పార్టీలో తలెత్తిన విభేదాలు కేసీఆర్ ను మరింత కుంగదీస్తున్నాయనే అనుకోవాలి. ఈ ఘటన కేవలం కుటుంబంతో సరిపోదన్నది ఆయనకూ తెలుసు. భవిష్యత్ లో నేతలు ఎవరూ తనను కేర్ చేయరన్న విషయమూ ఆయనకు అర్థం అయింది. పార్టీ పై పట్టు చేజారిపోతున్నట్లే కనిపిస్తుంది. కఠిన నిర్ణయం తీసుకోలేక.. చూస్తూ ఉండలేక ఫామ్ హౌస్ లోనే గులాబీ బాస్ మదనపడుతున్నాడు. తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఆటోమేటిక్ గా తన వైపునకు మళ్లుతుందని, విజయం తథ్యమని భావించారు. అందుకే ఆయన అసెంబ్లీ సమావేశాలకు కూడా హాజరు కాకుండా దూరంగా ఉన్నారు. కానీ కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పడంతో ఉన్న ఇమేజ్ అంతా ఒక్కసారిగా పడిపో?యింది. హరీశ్ రావు, సంతోష్ రావుల కన్నా కేసీఆర్ కే ఈ విషయంలో ఎక్కువ చెడ్డపేరు వచ్చిందని చెప్పాలి. కల్వకుంట్ల కవితను తొలినాళ్లలోనే కంట్రోల్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోవచ్చని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. శృతి మించిపోయే వరకూ వేచి ఉండటంతో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, దీని నుంచి బయటపడటం ఇక కష్టమేనని అంటున్నారు నిజానికి కవిత ఆరోపించినట్లుగా కేసీఆర్ ఎవరి మాట వినరు. ఎవరో చెబితే ఆయన తన నిర్ణయాన్ని అమలు పర్చే రకం కాదు. తనకంటూ ఒక ఆలోచన ఉంటుంది. ఆ ఆలోచన ప్రకారమే కేసీఆర్ వెళతారు. హరీశ్ రావు కానీ, సంతోష్ రావు కానీ, జగదీశ్ రెడ్డి కానీ ఆయన నిర్ణయాలను అమలు పర్చేవారే. అంతే తప్ప ఆయనను ప్రభావం చేసే శక్తి ఎవరికీ లేదు. అందుకే కవిత చేసిన వ్యాఖ్యల్లో ఆయనను ఎవరో మభ్యపెడుతున్నారని కానీ, లోబర్చుకున్నారని కానీ తెలంగాణ సమాజం భావించే పరిస్థితి ఉండదు. రక్తపు చుక్క పడకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న కేసీఆర్ రక్త సంబంధంతో ఇప్పుడు తన పార్టీకే ముప్పు తెచ్చుకున్నారన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

# సిటీలో పెరుగుతున్న గే యాప్ కల్చర్




**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్‌లో కొత్త కల్చర్ వెలుగులోకి వచ్చింది. కొందరు యువకుల మధ్య అనైతిక సంబంధాలు స్వలింగ సంపర్కానికి దారి తీస్తున్నాయి. అయితే గే యాప్‌ల ద్వారా ఈ కల్చర్ శరవేగంగా విస్తరిస్తోంది. చెప్పాలంటే.. గే యాప్‌ల ద్వారా పరిచయాలు, పార్టీలు చేసుకుంటోన్న వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. పోలీసులు దర్యాప్తులో సైతం సంచలనాలు వెలుగులోకి వచ్చాయి. పలు గే డేటింగ్ యాప్స్‌లో.. వందలాది మంది స్వలింగ సంపర్కులు రిజిస్టర్లయినట్లు వెలుగులోకి వచ్చింది. యాప్స్ ద్వారా పెద్ద ఎత్తున డ్రగ్స్ విక్రయాలు.. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ రాకెట్‌ను నడిపిన ప్రధాన నిందితుడు ఎం. రామకాంత్ అలియాస్ కిరణ్ (44), చిలకలగూడకు చెందిన ఒక ప్రైవేట్ ఉద్యోగి, అతని సహచరుడు ముదవత్ ప్రసాద్ (30), ఎల్‌బీ నగర్‌కు చెందిన ఒక వాక్యూమ్ టెక్నీషియన్. వీరిద్దరూ బెంగుళూరులోని ఒక నైజీరియన్ సరఫరాదారు నుండి ఎండీఎంఏ (ఎక్స్‌టసీ)ను గ్రాముకు 4,000 నుండి 10,000 రూపాయలకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో 7,000 నుండి 15,000 రూపాయలకు విక్రయించేవారు. ఈ డ్రగ్స్‌ను వారు గ్రిండర్ యాప్‌లో కోడ్ వర్డ్స్ లేదా సింబల్స్ ద్వారా విక్రయించేవారు. ఉదాహరణకు, డ్రగ్స్ అవసరమైతే 'రాకెట్' లేదా 'పావురం' వంటి సింబల్స్‌ను వారి ప్రొఫైల్‌లలో ఉంచేవారు. యాప్స్ ద్వారా వేగంగా విస్తరిస్తున్న కల్చర్ రామకాంత్, కర్నూలు స్వస్థలంగా గల వ్యక్తి, హైదరాబాద్‌కు 2000లో వచ్చాక స్వలింగ సంపర్క కార్యకలాపాలలో పాల్గొనడం ప్రారంభించాడు. మొదట ఇందిరా పార్క్, సంజీవయ్య పార్క్ వంటి ప్రజా స్థలాల్లో పరిచయాలు చేసుకున్న అతను, తర్వాత గ్రిండర్ యాప్‌కు మారాడు. అతను డ్రగ్స్‌ను సరఫరా చేయడమే కాక, స్వయంగా వినియోగించేవాడు. యువతను ఆకర్షించడానికి డ్రగ్స్‌ను ఉపయోగించేవాడు. ఈ క్రమంలో అతను హెచ్‌ఐవీ సోకినప్పటికీ, అసురక్షిత లైంగిక కార్యకలాపాలలో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు డ్రగ్ పెడ్లర్లతో పాటు నైజీరియన్ అరెస్ట్ సమాచారం ఆధారంగా, ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, చిలకలగూడ పోలీసులు సీతాఫలమండిలోని రామకాంత్ ఫ్లాట్‌పై దాడి చేసి, 100 గ్రాముల ఎండీఎంఏ, 10 మొబైల్ ఫోన్‌లు, ఒక వెయిటింగ్ మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు, ఇవన్నీ సుమారు 15 లక్షల రూపాయల విలువైనవి. ఈ దాడిలో ఇద్దరు పెడ్లర్లతో పాటు, ఒక జనరల్ సర్జన్, ఐటీ రిక్రూటర్, సెక్స్ వర్కర్ సహా ఏడుగురు వినియోగదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ వినియోగదారులలో ఒకరు హెచ్‌ఐవీ పాజిటివ్‌గా గుర్తించబడ్డారు. ఇది ఆరోగ్య సమస్యలపై తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. గే యాప్స్‌తో పరిచయాలు, పార్టీలు గే పార్టీలో డ్రగ్స్ వినియోగం పెరుగుతోందంటున్న పోలీసులు.. గ్రిండర్ వంటి గే డేటింగ్ యాప్స్ స్వలింగ సంపర్కుల సమాజంలో పరిచయాలను సులభతరం చేయడానికి ఉపయోగపడుతున్నప్పటికీ, ఈ రాకెట్ వంటి సంఘటనలు ఈ యాప్స్ దుర్వినియోగం కావడం వల్ల సామాజిక, ఆరోగ్య సమస్యలను లేవనెత్తుతున్నాయి. పోలీసులు గుర్తించిన ప్రకారం, ఈ రాకెట్‌లోని నిందితులు జిమ్‌కి వెళ్లే యువతను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్నారు. డ్రగ్స్ వినియోగం, అసురక్షిత లైంగిక కార్యకలాపాల కలయిక హెచ్‌ఐవీ వంటి రోగాల వ్యాప్తికి దారితీస్తుందని పోలీసులు హెచ్చరించారు.

# బోధకుడు.. విజ్ఞాన ప్రచారకుడు..

సామాన్య ప్రజల్లో శాస్త్ర విజ్ఞానాన్ని ప్రచారం చేయటం, మూఢ నమ్మకాలను, ఛాందస భావాలను అరికట్టడమే నిరంతర ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారు. బోధనావృత్తిలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతూ వారిని తీర్చిదిద్దుతున్నారు. తన చుట్టూ ఉండే సమాజంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తుంటారు. ఏ కొద్ది మందికో పరిమితమైన శాస్త్ర విజ్ఞాన ఫలాలను సామాన్య ప్రజలకు సైతం అందేటట్లు అనుక్షణం పరితపిస్తున్నారు. ఆయన పేరు ఎం. రామ్‌ప్రదీప్. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం కోడూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు. రామ్‌ప్రదీప్ ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని గుంటుపల్లి గోపవరంలో మందడపు వెంకటేశ్వరరావు, వరలక్ష్మి దంపతులకు 19 జనవరి, 1979న జన్మించారు. కోడూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. ఇంగ్లీష్ సబ్జెక్టు బోధిస్తారు. దాంతో పాటు పిల్లల్లో విజ్ఞానాన్ని వికసింపజేయటానికి, మంచి మార్కులు సాధించటానికి సైన్స్ ప్రయోగాల్లో బాగా ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీయటమే కాకుండా మరింత సృజనను పెంచుకోవటానికి అవకాశాలు కల్పిస్తున్నారు. ఆల్‌రౌండ్ అభివృద్ధికి కృషిచేస్తూనే ఉన్నారు. తాను పనిచేసిన అన్ని పాఠశాలల్లోనూ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకమైన కృషి చేశారు. 8వ తరగతిలో వున్నప్పుడే అక్షర సంక్రాంతి కార్యక్రమంలో పాల్గొని (1992 ప్రాంతంలో) పదిమంది నిరక్షరాస్యులకు చదువు చెప్పారు. డిగ్రీలో ఎస్‌ఎఫ్‌ఐలో పనిచేశారు. అప్పట్లో ఖమ్మం డిగ్రీ కళాశాల స్థలంలో కొంత భాగం ఆక్రమణకు గురికాగా, పరిరక్షణ కోసం పెద్దఎత్తున నిర్వహించిన పోరాటానికి నాయకత్వం వహించారు. 1996-99ల మధ్య ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో పాల్గొని పద్మశ్రీ వనజీవి రామయ్యతో కలిసి మొక్కలు నాటారు. వివిధ సామాజిక అంశాలపై సర్వేలు చేశారు. ఏటేటా వేసవి సెలవుల్లో స్వచ్ఛందంగా బడిబయట పిల్లలను బడుల్లో చేర్పించేందుకు 'బడిబాట'ను తోటి ఉపాధ్యాయ సిబ్బందితో నిర్వహిస్తున్నారు.

2008లో డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన రామ్‌ప్రదీప్ సైన్స్, ఇంగ్లీషు అంశాలపై విద్యార్థులకు నిపుణులుగా తయారుచేయటమే లక్ష్యంగా కృషిచేస్తున్నారు. గంపలగూడెం మండలం ఆర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేకుండా కృషిచేశారు. రూ. 2 లక్షల విలువ చేసే బెంచీలను దాతల సహకారంతో ఏర్పాటు చేయించారు. గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎనిమిదేళ్లపాటు విశేషంగా కృషిచేశారు. నూతన భవనానికి అవసరమైన రూ.50 లక్షలు విలువ చేసే అరెకరా స్థలాన్ని దాతల సహకారంతో సేకరించారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. పాఠశాలకు కావాల్సిన కంప్యూటర్, ప్రింటర్, బీరువా, కుర్చీలు వంటి వాటిని దాతల సహకారంతో సమకూరేలా చేశారు. ఆర్లపాడులో రూ.35 వేలతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయించారు.

కిడ్నీ వ్యాధి సమస్యలపై: తిరువూరు ప్రాంతంలోని గిరిజనులు ఎక్కువగా కిడ్నీ వ్యాధి సమస్యలను ఎదుర్కొంటున్నారు. నేటికీ సమస్య తీవ్రంగానే ఉంది. జనవిజ్ఞాన వేదిక నాయకుడిగా ఆయన ఈ సమస్యపై పదేళ్లక్రితమే గళం విప్పారు. ఎ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం మండలాల్లో పర్యటించి ఈ సమస్యపై సుదీర్ఘంగా అధ్యయనం చేశారు. తిరువూరు మండలంలోని 22 గిరిజన తండాలు తిరిగి సర్వే చేయగా అక్కడ వచ్చిన సమస్యలను బయట ప్రపంచానికి తెలిసేలా చేశారు. కరోనా కాలంలోనూ తన వంతుగా సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు అండగా నిలిచారు. మాస్కులు పంపిణీచేయటం, మందులు, ఆహార



పదార్థాలు అందేలా తనవంతుగా కృషిచేశారు. బాలీవుడ్ నటుడు సోనూ సూద్ సహాయంతో ఈ ప్రాంతానికి చెందిన 10 మంది చిన్న పిల్లలకు ముంబైలో గుండె ఆపరేషన్లు చేయించారు.

పైడిమర్రికి గుర్తింపు వచ్చేలా: 'భారత దేశం -నా మాతృభూమి ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావుకు గుర్తింపు తీసుకొని రావడానికి గత 13 ఏళ్ల నుండి విశేష కృషి చేస్తున్నారు. ఆయన జీవిత చరిత్ర తెలుగు, ఇంగ్లీష్‌లోను రాశారు. తిరువూరు మండలం మల్లేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశంలోనే తొలిసారిగా పైడిమర్రి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రాం ప్రదీప్ రాసిన పైడిమర్రి జీవిత చరిత్ర (ఇంగ్లీష్ వెర్షన్) చదివిన ప్రముఖ బాలివుడ్ దర్శకుడు షాద్ అలీ ప్రశంసల వర్షం కురిపించారు.

బాల సాహితీవేత్తగా: %బాలసాహితీ వేత్తగా గేయాలు, కథలు రాయటమే కాదు. బాలల ఆనందం, వికాసం, వినోదం, విజ్ఞానాన్ని పెంపొందించే స్వభావపూరిత అంశాలను తన రచనల్లో పట్టిచూపుతున్నారు. 'విద్యార్థి' పేరుతో నెల్లూరు జిల్లాకు చెందిన పర్వాతారోహకుడు మల్లి మస్తానబాబు గురించి కథ రాశారు. 'మా తెలుగు తల్లికి మల్లె పూదండ' గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి జీవితాన్ని 'ప్రసన్నకవి'గా అందించారు. తమ రంగాల్లో శిఖరప్రాయంగా నిలిచినప్పటికీ అంతగా చరిత్రలో నమోదు కాని జాతీయ పతాక అమలుతో ముడిపడివున్న సూరయ్య త్యాబ్జి, జైహింద్ రూపకర్త హైదరాబాదీ అబిద్‌హసన్ సఫ్రాని, కాటన్‌తో పనిచేసిన ఇంజనీర్ వీరయ్య వంటి 30 మంది గురించి ఇందులో ప్రస్తావించారు. చరిత్రలో నమోదుకాని తొలితరం ఉపాధ్యాయిని 'ఫాతిమాబేగం'పై ఒక వ్యాసాన్ని రాశారు. 'ప్రతిజ్ఞ'కు 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 60 కవితలతో సంకలనం చేశారు. బాల వికాస కర్తగా, 'మంచి పుస్తకం' పేరుతో ప్రతినెలా ఒక పుస్తకాన్ని పరిచయం చేస్తూనే ఉన్నారు.

# ఏపీకి పెట్టుబడుల వరద

## ఆంధ్ర కేంద్రంగా ఐ ఫోన్స్ తయారీ

**తిరుపతి,తెలంగాణ దిశ:** బాబు సీఎంగా ఉంటే అన్నీ అలా అయిపోతాయి అంతే.. ట్రాక్ రికార్డ్ అలా ఉంది మరీ.. కొండలు, గుట్టలున్న బంజారాహిల్స్, జూబ్లిహిల్స్ లో ఐటీని తీసుకొచ్చి హైదరాబాద్ రూపురేఖలు మార్చిన ఘనత చంద్రబాబుది.. ఐటీని హైదరాబాద్ కు తీసుకొచ్చి ఇప్పుడు తెలంగాణకు ఆయువు పట్టుగా మార్చడంలో బాబు కృషి ఉందనేది అందరి మాట.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ ను డెవలప్ చేసిన చంద్రబాబుకు దేశ, విదేశీ దిగ్గజ పారిశ్రామికవేత్తలతో మంచి సత్సబంధాలున్నాయి. ఆ పరిచయాలే నేడు రాజధాని కూడా లేని ఆయువుపట్టులా నిలుస్తున్నాయి.. బాబు చొరవ.. పారిశ్రామికవేత్తల తోడ్పాటుతో ఏపీకి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. పారిశ్రామికవేత్తల అవసరాలకు అనుగుణంగా భూములు, అనుమతులు, ఇతర సదుపాయాలను కల్పిస్తూ..రాయితీలు ఇస్తూ ఏపీని అభివృద్ధి చేయడంలో చంద్రబాబు మళ్లీ నిత్య కృశీవలుడిగా మారుతున్నారు. 70 ఏళ్ల వయసులోనూ కష్టపడుతూ ఏపీకి గొప్ప కంపెనీలను పట్టుకొస్తున్నాడు. తద్వారా ఉద్యోగ, ఉపాధికి బాటలు వేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల రంగం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ప్రముఖ సంస్థ హిందాల్కో ఇండస్ట్రీస్ కుప్పంలో రూ. 586 కోట్లతో ఒక అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత ఏంటంటే ఈ యూనిట్‌లో తయారయ్యే అల్యూమినియం ఛాసిస్‌లు నేరుగా ఐఫోన్ తయారీలో ఉపయోగించబడతాయి. దీనితో ఆంధ్రప్రదేశ్ పేరు అంతర్జాతీయ ఐఫోన్ సప్లై చైన్‌లో చేరబోతోందిఈ ప్రాజెక్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో స్థాపించడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఉన్నాయి. కుప్పం భౌగోళికంగా ఒక త్రి-రాష్ట్ర కూడలి. ఇది కర్ణాటక, తమిళనాడు సరిహద్దులకు దగ్గరగా ఉండటంతో బెంగళూరు, చెన్నై వంటి నగరాల మౌలిక సదుపాయాలకు సులభంగా అనుసంధానం అవుతుంది. వాస్తవానికి కుప్పం నుండి బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న దూరం, బెంగళూరు నగరం నుండి ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న దూరం కంటే తక్కువగా ఉంది. ఇది లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించి, పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా మారింది.ఇప్పటికే బెంగళూరుకు సమీపంలో ఫాక్స్‌కాన్ సంస్థ ఐఫోన్ 17 ఉత్పత్తిని ప్రారంభించింది. ఇప్పుడు కుప్పంలో హిందాల్కో అల్యూమినియం ఛాసిస్ యూనిట్ రావడం ద్వారా ఆంధ్రప్రదేశ్-తమిళనాడు-కర్ణాటక ఈ మూడు రాష్ట్రాల త్రిభుజం, చైనా వెలుపల ఆపిల్‌కి రెండో అతిపెద్ద ఉత్పత్తి కేంద్రంగా మారే అవకాశం ఉంది. ఇది దేశానికి టెక్నాలజీ తయారీలో స్వయంప్రతిపత్తిని పెంచుతుంది.ప్రాజెక్ట్ వల్ల రాబోయే నాలుగేళ్లలో 613 ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఈ సంఖ్య పెద్దది కాకపోయినా ఈ ఉద్యోగాలు హై-ఎండ్ మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉండటం వల్ల వాటి నాణ్యత పెరిగింది. సాధారణ కార్మిక పనులు కాకుండా నైపుణ్యం కలిగిన టెక్నీషియన్లు, ఇంజనీర్లు ఈ ప్రాజెక్టుకు అవసరం. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రాభివృద్ధికి, నైపుణ్య అభివృద్ధికి కూడా తోడ్పడుతుంది.చంద్రబాబు ముందు నుంచి అభివృద్ధి చేయడంలో సిద్ధహస్తుడు. ఆయనకు విజన్ ఉంది. పెట్టుబడిదారులను ఆకర్షించడంలో అందెవేసిన చేయి. హైదరాబాద్ కు ఐటీని తీసుకొచ్చి ఇప్పుడు దేశ జీడీపీలో తెలంగాణను టాప్ స్థానాల్లో నిలిపారంటే అది చంద్రబాబు ఘనతనే. ఇప్పుడు ఏపీకి కూడా వీలైనన్నీ ప్రాజెక్టులు తీసుకొస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నాడు. ఏపీ ప్రభుత్వం ఈ హిందాల్కో ప్రాజెక్ట్‌ను ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 2025-30 కింద ఆమోదించబోతోంది. ఇందులో భాగంగా భూ రాయితీలు, పన్ను సడలింపులు వంటి ప్రోత్సాహకాలు ఉంటాయి. భవిష్యత్తులో మరిన్ని ఎలక్ట్రానిక్స్ దిగ్గజాలు ఆంధ్రప్రదేశ్ వైపు దృష్టి సారించడానికి ఇది దోహదం చేస్తుంది. హిందాల్కోతో పాటు, సైరమా ౹ాఉూ టెక్నాలజీ కూడా రూ. 1,800 కోట్ల పెట్టుబడితో భారతదేశంలోనే అతిపెద్ద ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ , కాపర్ క్లాడ్ లామినేట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ రెండు ప్రాజెక్టులు కలిపి చూస్తే, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఒక "కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్"గా రూపాంతరం చెందుతోందని స్పష్టమవుతుంది.ఆంధ్రప్రదేశ్‌కు ఇది కేవలం ఒక పరిశ్రమ కాకుండా ఒక ప్రతిష్టాత్మకమైన అవకాశంగా నిలుస్తుంది. ఆపిల్ వంటి ప్రపంచ బ్రాండ్ సరఫరా గొలుసులో భాగం కావడం ద్వారా రాష్ట్రానికి ఒక కొత్త గుర్తింపు వస్తుంది. భవిష్యత్తులో లాజిస్టిక్స్, అసెంబ్లీ , ఇతర సపోర్ట్ సర్వీసెస్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కుప్పంలో ప్రారంభమవుతున్న ఈ హిందాల్కో యూనిట్ ఆంధ్రప్రదేశ్‌కి టెక్నాలజీ తయారీ ప్రపంచంలో ఒక బంగారు ద్వారంగా మారనుంది. ఫాక్స్‌కాన్, హిందాల్కో, సైరమా ౹ాఉూ వంటి ప్రాజెక్టులు కుప్పాన్ని భవిష్యత్తులో దక్షిణ భారతదేశ సిలికాన్ వ్యాలీగా మార్చే అవకాశం ఉంది.

# పేదోళ్లకు ఆపన్న హస్తం రాజు నాయక్



**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** బామల నాయక్ తండ మాజీ సర్పంచ్ ఆపదలు ఆదుకొని 10వేల రూపాయలను అందజేశారు. పాలకుర్తి మండల ం బామల నాయక్ తండా గ్రామానికి చెందిన పద్మ తన 2 కిడ్నీలు పాడై ఆస్పత్రి పాలైంది విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ రాజు నాయక్ కరీంనగర్ కార్పొరేట్ ఆసుపత్రి వారితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలనికోరడం జరిగింది. మరియు చికిత్స పొందుతున్న పద్మను మాజీ సర్పంచ్ దంపతులులక్ష్మి రాజునాయక్ పరామర్శించి తన వంతు సహాయంగా 10,000/-రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తనతో పాటు మూడు రమేష్, భూక్యా రాజేష్, మాజీ వార్డ్ సభ్యుడు సన్నీపాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ రివర్స్ పాలసీ..

## భూముల వేలం వేస్తే తప్ప ప్రభుత్వం నడవదా?



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కోకాపేట నియోపొలిస్ స్థలాలను బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం వేసినప్పుడు వ్యతిరేకించారు. బావి అవసరాలకు స్థలాలు ఉంచకుండా ఇష్టం వచ్చినట్లుగా వేలం వేయడం ఏమిటని ఆదోళనలు చేశారు. హైకోర్టుకు కూడా వెళ్లారు. తాము వచ్చాక ల్యాండ్ ఆక్షన్స్ రద్దు చేస్తామని కూడా హెచ్చరించారు. కానీ సీఎంగా రేవంత్ బాధ్యతలు చేపట్టిన భూముల వేలం మరింత ఊపందుకుంది. ప్రభుత్వానికి అసరమైన నిధులు భూముల ద్వారానే వస్తాయని అనుకుంటున్నారు. తెలంగాణలో అత్యంత ఖరీదైన భూముల్ని వేలం వేయకూడదన్నది రేవంత్రెడ్డి పాలసీ.కానీ అది ప్రతిపక్ష నేతగా ఉన్నపుడే. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు అమ్ముతోందని..ఆ భూముల్లో హైరైజ్ భవనాలకు అనుమతులు ఇచ్చి అధికార దుర్వినియోగం, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘన చేస్తోందని తీవ్రంగా విమర్శించేవారు. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్.. అంటే.. అపార్టుమెంట్లు ఎన్ని అంతస్తులు ఉండాలన్నదానిపై నియంత్రణ లేకపోవడంపైనా రేవంత్ విమర్శలు గుపపించేవారు. హైరైజ్ అపార్ట్‌మెంట్లు "పర్యావరణ వ్యవస్థ , మౌలిక సదుపాయాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి." అనే అభిప్రాయంతో ఉండేవారు. "3,000 చదరపు గజాల టవర్‌లో 500 కార్లు, 1,000 బైక్‌లు ఉంటాయి. ఇవన్నీ రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు ఏమవుతుంది?" అని ఓ టీవీ చానల్ తో చెప్పిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. సాధారణంగా ముఖ్యమంత్రి కాక ముందు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలపై అవగాహన ఉన్న వారు.. భూముల అమ్మకాన్ని పరిమితం చేస్తారని.. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ పరిమితులు పెట్టి హైరైజ్‌లపై పరిమితులు విధిస్తారని అనుకున్నారు. కొన్నాళ్లు హై రైజ్‌లకు అనుమతులు ఇవ్వకపోవడంతో అదే జరుగుతుందని అనుకున్నారు.కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. భూముల వేలం చురుగ్గా సాగుతోంది. అత్యధిక ఫ్లోర్లు ఉన్న అపార్టుమెంట్లకు అనుమతులు ఇస్తున్నారు. రాయదుర్గంలో భూవమల వేలంలో ఎకరానికి రూ. 177కోట్ల చొప్పున వచ్చాయి.గతంలో నియోపొలిస్‌లో రూ. వంద కోట్లకు అమ్ముడు అయితే రేవంత్ విమర్శలు చేశారు. కానీ ఇలా అమ్ముడు కావడం రికార్డు అని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. రాయదుర్గంలో లభించిన ఆదాయంతో తెలంగాణ ప్రభుత్వం మరింత ఉత్సాహంగా ఇతర భూమలను వేలం వేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అత్యంత ఖరీదైన భూములుగా మారిన కోకాపేట నియోపొలిస్ ప్రాంతంలో ఉన్న 25 ఎకరాలను వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వ ఖజనాకు సుమారు రూ. 3,000 కోట్ల ఆదాయం సమకూర్చాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో గత ప్రభుత్వం రెండు దశల్లో ఇక్కడి భూములను వేలం వేసింది. అప్పట్లో రూ.5,300 కోట్లు వచ్చాయి. ఈ వేలం ఫేజ్-3గా జరగనుంది. నవంబర్ మొదటి వారంలో లేదా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత ఊఓఆం నోటిఫికేషన్ జారీ చేయనుంది. అనుకున్న ప్రకారం జరిగితే, నవంబర్ చివరి వారంలో ఈ-వేలం ప్రక్రియ పూర్తవుతుంది. కంచ గచ్చిబౌలి ల్యాండ్స్ వేలం విషయంలో రేగిన దుమార సంగతి అందరికీ తెలుసు. మరో వైపు చాలా కొద్ది ప్రదేశంలో అత్యంత ఎత్తున నిర్మించే ఆకాశహర్మ్యాలకు గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగా అనుమతులు ఇస్తున్నారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ ప్రకారం, ఎకరానికి 30 నుంచి 100 నివాస యూనిట్లు మాత్రమే అనుమతించవచ్చు. మహానగరాల్లో 200 వరకు అనుమతిస్తారు. కానీ హైదరాబాద్‌లో ఏడున్నర ఎకరాల్లో 3,500 యూనిట్లు నిర్మిస్తున్నారు. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నియోపోలిస్ ప్రాంతాల్లో ఒక కిలోమీటరులో 60కి పైగా టవర్లు నిర్మిస్తున్నారు.ఇందులో వేల కొద్దీ ప్లాట్లు ఉంటున్నాయి. ఈ కారణం గా ట్రాఫిక్ ఉదయం, సాయంత్రం 2-3 కిలోమీటర్ల దూరానికి అరగంట నుంచి గంట సమయం పడుతోంది. తాగునీరు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలపై విపరీత ఒత్తిడి పెరిగిందన్న నివేదికలు ఉన్నాయి. అయితే అత్యధిక ఆదాయం వస్తోందని ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. ఇటీవలి కాలంలో హెచ్ఎండీతో పాటు, తెలంగాణ హౌసింగ్ బోర్డు ఎక్కడ ఖాళీ స్థలాలు ఉంటే అక్కడ వేలం వేసేందుకు వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొన్ని చోట్ల అత్యాశకుపోయి అత్యధిక ధర నిర్ణయించడంతో ఒక్క ప్లాట్ కూడా అమ్ముడుకాని సందర్భాలు ఉన్నాయి. అయినా ప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రభుత్వ పథకాలు అమలు చేయాలంటే.. భూముల అమ్మకం తప్పదని.. హై రైజ్ భవనాలను ప్రోత్సహించక తప్పదని అనుకుంటున్నారు. కానీ ముఖ్యమంత్రి అధికారంలోకి రాక ముందు చెప్పిన మాటలకు..ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలకు పొంతన లేకపోవడం ప్రజల్ని ఆశ్చర్య పరుస్తోంది.

## కూలిన మట్టి మిద్దె..



**నారాయణపేట,తెలంగాణ దిశ:** నారాయణపేట జిల్లా కేంద్రంలో మట్టిమిద్దె కూలిన సంఘటనలో ఓమహిళ మట్టిలో కూరుకు పోయింది. జిల్లా కేంద్రంలోని హాజీ ఖాన్ పేటకు చెందిన చింతామణి (45) కుటుంబ సభ్యులతో కలిసి మట్టి మిద్దెలో నివాసం ఉంటుంది. గత కొన్ని రోజులుగా ఒంటరిగా ఇంట్లో ఉంటున్న చింతామణి మంగళవారం రాత్రి నిద్రించింది. అర్ధరాత్రి దాటిన తర్వాత వర్షం కారణంగా ఇల్లు కూలి ఆమెపై పడిపోయింది. మొదటగా ఆమెపై మట్టి పడగా దిమ్మెలు, కర్రలు మట్టిపై పడిపోయాయి. తలభాగము మినహాయించి మిగతా భాగమంతా మట్టిలో కూరుకుపోయింది. ఇల్లు కూలిన శబ్దం వినగానే చుట్టుపక్కల వారు వచ్చి చూడగా చింతామణి ఇల్లు కూలి ప్రమాదానికి గురైందని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆమెపై పడ్డ దిమ్మెలు, కర్రలను తొలగించి బయటకు తీశారు. వెంటనే తమ వాహనంలో వైద్య సేవల కోసం ఆసుపత్రికి తరలించారు. ఎస్సై వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకొని మహిళ ప్రాణాలను కాపాడడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. వర్షాలు కురుస్తున్న కారణంగా మట్టి మిద్దెలు, పాత కట్టడాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి


### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ:** జిల్లాలో ఉద్యాన పంటలపై అవగాహనను మరింత పెంచి, రైతులకు సాంకేతిక సమాచారం సమయాను కూలంగా చేరేలా చేసేందుకు ఉద్యాన దర్శిని పుస్తకాలు ఉపయోగ. పడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి కార్యాల యంలో ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు మరియు మండల వ్యవసాయ అధికారులకు ఉద్యాన దర్శిని పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులకు ఆధునిక పద్ధతులు,పంట సంరక్షణ, మార్కెట్ సదుపాయాలు, రాయి తీల వివరాలు క్షేత్ర స్థాయిలో విస్తరణాధికారులు రైతులకు తెలియచేయాలని తెలిపారు. ఉద్యాన దర్శిని పుస్తకంలోని సమాచారాన్ని గ్రామస్థాయికి చేర్చి ప్రతి రైతును ప్రయోజనవంతులను చేయాలని సూచించారు.జిల్లాలో ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాల వివరాలు రైతులకు అర్థమయ్యేలా, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖాధికారి సునీల్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి జాడి బాపురావు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వందల కోట్ల నుంచి 15 కోట్లకు...

# పడిపోయిన గులాబీ విరాళాలు



హైదరాబాద్, : బెంగాల్లో మమతకు.. తమిళనాడులో స్టాలిన్ కు, ఏపీలో చంద్రబాబుకు.. అంతకుముందు జగన్మోహన్ రెడ్డికి ఎవరికీ చేతకాలేదు. వాళ్ల వల్ల కాలేదు.. వాస్తవానికి కుటుంబ పార్టీలలో.. కనివిని ఎరుగని స్థాయిలో ట్రెండ్ సృష్టించారు కేసీఆర్. అధికారంలో ఉన్నప్పుడు తన పార్టీని ఏకంగా జాతీయస్థాయిలో నిలబెట్టాలని ప్రయత్నం చేశాడు. గాలి మోటార్ లో దేశ మొత్తం తిరిగాడు. అసలు ప్రతిపక్ష కూటమికి తానే ఫండింగ్ చేస్తానని చెప్పాడు. అటువంటి కెసిఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కు పరిమితమయ్యాడు. బిడ్డను పార్టీ నుంచి బయటికి పంపించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో దారుణమైన ఫలితాలు.. పార్లమెంట్ ఎన్నికలు 0 ఫలితాలు.. అంతే ఇప్పుడు కారు పార్టీని దేకే వాడు లేడు. ఈ మాట అంటున్నది మేం కాదు. ఎన్నికల సంఘానికి స్వయంగా భారత రాష్ట్ర సమితి ఇచ్చిన రిపోర్టు.2023 -2024 కాలానికి భారత రాష్ట్ర సమితికి ఏకంగా 580.52 కోట్లు విరాళాల రూపంలో వచ్చాయి.. ఇందులో ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే భారత రాష్ట్ర సమితికి 495.52 కోట్లు వచ్చాయి. ఇందులో ప్రడెంట్ ఎలక్టో రల్ ట్రస్టు ద్వారా ఏకంగా 85 కోట్లు లభించాయి. 2022 -23 సంవత్సరానికి సంబంధించి భారత రాష్ట్ర సమితికి 683.06 కోట్లు వచ్చాయి. ఇందులో బాండ్ల రూపంలో 529 కోట్లు, ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి 90 కోట్లు.. వివిధ వ్యక్తుల నుంచి 64.3 కోట్లు వచ్చాయి.అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు.. పార్లమెంట్ ఎన్నికల్లో 0 ఫలితాలు రావడంతో కారు పార్టీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన ఉప ఎన్నికలో కారు పార్టీ దారుణంగా బోల్తా పడింది. దీనికి తోడు ఆ పార్టీ నుంచి కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఆ పార్టీని పెద్దగా పట్టించుకునే వారు లేకుండా పోయారు. 2024 -25 లో పార్టీకి 15,09,08,141 మాత్రమే వచ్చాయని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.. ఇప్పుడు గులాబీ పార్టీ అధికారంలో లేకపోవడంతో.. కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. అజ్ఞాత వ్యక్తులు విరాళాలు ప్రకటించడం లేదు.. రాజ్యసభ సభ్యత్వం పొందినవారు.. ఇంకా అనేక రకాల మేళ్ళు పొందినవారు పార్టీని పట్టించుకోవడం లేదు. అందువల్లే గులాబీ పార్టీకి విరాళాలు ఏకంగా 97 శాతానికి పడిపోయాయి. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విరాళాలు ఇవ్వడానికి కాంట్రాక్టర్లు పోటీపడ్డారు.

నాయకులు కూడా పోటీపడ్డారు. దీంతో తిరుమల తిరుపతి దేవస్థానం హుండీ మాదిరిగా భారత రాష్ట్ర సమితి అధికారిక ఖాతా నిండుగా ఉండేది. నిత్యం డబ్బులు రాకతో కళ కళ లాడుతూ కనిపించేది. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత కెసిఆర్ వ్యవసాయ క్షేత్రానికి పరిమితమయ్యారు. పార్టీ మొత్తం కేటీఆర్ చేతుల్లోకి వెళ్లిపోయింది. కల్వకుంట్ల కవిత బయటికి వెళ్లిపోయింది. ఒకవేళ ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీకి సానుకూల ఫలితం రాకపోతే పరిస్థితి మరో విధంగా ఉంటుంది.

## క్రీడలలో కార్మికులు జాగ్రత్తలు పాటించాలి

### ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

కమాన్ పూర్ . క్రీడల సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఆర్జీ 3 ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న క్రీడలలో భాగంగా త్రి ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజి కబడ్డీ ఆడుతుండగా ప్రమాదవశాత్తు కాలువిరగడం జరిగింది. వెంటనే ఆయనను గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఈ విషయం తెలిసిన వెంటనే ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి సీఎంఓ తో మాట్లాడి అంజి గారికి మెరుగైన చికిత్స అందించేందుకు కరీంనగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కి రిఫరల్ చేయించారు. ఈరోజు కరీంనగర్ కి వెళ్లి అంజి ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని తెలిపి మెరుగైన వైద్యసేవలుఅందించాలని హాస్పిటల్ యజమాన్యాన్ని కలిసి మాట్లాడడం జరిగింది. మెరుగైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్మికులు క్రీడల్లో పాల్గొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, యాజమాన్యం కూడా ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పరామర్శించిన వారిలో ఐఎన్టిసి కేంద్ర కార్యదర్శి, జిఎం కమిటీ సభ్యుడు ఎల్లంకి రామారావు, బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిపై ఆర్టీఐ ఆయుధం

### ప్రయోగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య వివాదాలు రోజుకో తీరుగా మారుతున్నాయి. ఓ మంత్రి తన సహచర మంత్రిని దున్నపోతు అని ఇటీవల విమర్శించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన ఇంటికి వెళ్లి క్షమాపణ కూడా చెప్పిన విషయం తెలిసిందే. దానిని మర్చిపోకముందే ఇద్దరు మంత్రుల మధ్య కాంట్రాక్టుల విషయంలో వివాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే ఓ మంత్రి ఓఎస్‌డిని పోలీసులు అదుపులోకి తీసుకోవడానికి వచ్చారు. అది కాస్త వివాదంగా మారింది. పైగా ఆ మంత్రి కుమార్తె తెరమీదకి వచ్చి అడ్డగోలుగా విమర్శలు చేసింది. ఏకంగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసింది. ఓ సిమెంట్ కంపెనీలో వాటాల విషయంలో గొడవలు కూడా జరిగాయని.. తుపాకీ ఎక్కుపెట్టి బెదిరించారని ఆ మంత్రి కుమార్తె సంచలన ఆరోపణలు చేసింది.ఈ పరిణామాలు సహజంగానే ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి కల్పించుకొని ఆ మంత్రితో ముఖ్యమంత్రికి క్షమాపణ కూడా చెప్పించారు. ఇదంతా జరిపిన తర్వాత ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. గులాబీ పార్టీ అనుబంధ సోషల్ మీడియా గ్రూపులలో.. సోషల్ మీడియా హ్యాండిల్స్ లో దీని గురించి విపరీతంగా ప్రచారం నడుస్తోంది. ఈ ప్రకారం ఓ మంత్రి ఆర్టిఐ అస్త్రాన్ని ఉపయోగించుకుంటున్నారు. తన అనుచరులతో ఆర్టిఐ ద్వారా ప్రభుత్వంలో జరుగుతున్న కేటాయింపులు.. నిధుల ఖర్చు.. ఇతర వ్యవహారాల గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా కెసిఆర్ ప్రభుత్వంలో భూముల కేటాయింపు.. పెట్టిన ఖర్చు.. ఇతర వ్యవహారాల గురించి తెలుసుకుంటున్నట్టు సమాచారం. మంత్రి అనుచరులు భారీగా ఆర్టిఐ దరఖాస్తులు చేస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. తన శాఖ నుంచి మొదలు పెడితే ముఖ్యమంత్రి పర్యవేక్షించే శాఖల వరకు వీటిని కూడా మంత్రి వదిలిపెట్టడం లేదని సమాచారం.అయితే కొన్ని శాఖల సిబ్బంది వివరాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో మంత్రి స్వయంగా వారికి ఫోన్ చేసి.. వివరాలు ఇవ్వకపోతే మందలిస్తున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై అసలు విషయాలు తెలుసుకోవడానికి ఆ మంత్రి ఆర్టీఐ దరఖాస్తులు చేయిస్తుంటే.. గులాబీ మీడియా మాత్రం మరో విధంగా దీనిని డైవర్ట్ చేస్తోంది. తెలంగాణ మంత్రివర్గంలో మరో ముసలం మొదలైందని.. అందువల్లే ఇలాంటి పనిని ఆ మంత్రి చేస్తున్నారని ఆరోపించడం మొదలుపెట్టింది. సహజంగానే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఈ విషయంలో నిశ్శబ్దాన్ని పాటిస్తోంది. ఇన్ని జరుగుతున్నా కూడా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నిశ్శబ్దంగా ఉండడం పట్ల ప్రజల్లో రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# అద్దెకు పాకిస్తాన్ సైన్యం...

లాహోర్:ఆర్థికంగా సంక్షోభంలో కూరుకుపోయిన దాయాది దేశం పాకిస్తాన్.. ఇప్పుడు కొత్త వ్యాపారం మొదలు పెట్టింది. ఇప్పటికే ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్ తమ దేశంలోని రేర్ ఎర్త్ మినరల్స్ పట్టుకుని విదేశాల్లో పర్యటిస్తున్నారు. అమెరికాతో ఒప్పందం కూడా చేసుకున్నారు. ఇక ఇప్పుడు సైన్యంతో మునీర్ పత్తేపారం మొదలు పెట్టారు. తమ సైన్యాన్ని కూడా డబ్బున్న దేశాలకు అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నాడు. ఈ క్రమంలోనే ఇటీవల పాకిస్తాన్?సౌదీ అరేబియా రక్షణ ఒప్పందం అంతర్జాతీయ వేదికల్లో చర్చకు దారితీసింది. పైకి ఇది పరస్పర భద్రతా కూటమిలా కనిపించినా, అంతర్గతంగా ఇది సైన్య అద్దె ఒప్పందంగా మారిపోయిందని వ్యూహ నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రకారం, పాక్ సుమారు మారింది. 25 వేల మంది సైనికులను సౌదీ భూభాగానికి పంపాలనుకుంటోంది. ఇదిలా చేయడానికి ప్రతిగా సౌదీ, పాకిస్తాన్‌కు 88 వేల కోట్ల పాకిస్తాన్ రూపాయలు చెల్లించనుంది.పాకిస్తాన్ ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిలో ఉంది. ఐఎంఎఫ్ సహాయ ప్యాకేజీలతో కూడా వృద్ధి సాధ్యం కాలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఖజానా ఖాళీ అయిపోవడం, అంతర్జాతీయ రుణదాతల ఒత్తిడి వలన, ఇస్లామాబాద్ 'సైన్యాన్ని ఆదాయ వనరుగా' ఉపయోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒకప్పుడు సైన్యాన్ని దేశ రక్షణ కోసం ఉపయోగించిన పాక్, ఇప్పుడు ఆర్థిక ఆదాయానికి సైనికులను ప్రత్యేక కాంట్రాక్టు విభాగాల్లా వాడబోతుంది. ఇది ప్రపంచ రక్షణ చరిత్రలో కొత్త ఉదాహరణగా చెప్పవచ్చు.సౌదీ అరేబియా ఈ ఒప్పందం ద్వారా తన భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ఇరాన్ ఉద్రిక్తతలు, యెమెన్ సరిహద్దు ఘర్షణలు, హజ్ సీజన్ భద్రత వంటి సందర్భాల్లో అనుభవజ్ఞులైన పాక్ సైన్యం అవసరమవుతుంది. తద్వారా సౌదీకి స్వీయ రక్షణ శక్తిని పెంచుకోవడమే కాకుండా, అంతర్గత భద్రతను కూడా పాక్ మద్దతుతో బలోపేతం చేసుకోవాలనుకుంటోంది.

పాక్ ప్రభుత్వానికి ఈ ఒప్పందం ద్వారా తాత్కాలిక ఆర్థిక ఊతం లభించినా, దీర్ఘకాల వ్యూహాత్మక పరువు నష్టం కలుగుతుందనే అభిప్రాయం వ్యాపిస్తోంది. సైన్యాన్ని అద్దెకు ఇవ్వడం జాతీయ రక్షణ భావాన్ని బలహీనపరుస్తుంది. విదేశీ యుద్ధాల్లో పాల్గొన్నప్పుడు పాక్ అంతర్జాతీయ నిష్పాక్షికత కోల్పోతుంది. సౌదీ?ఇరాన్ సంబంధాలు మళ్లీ ఉద్రిక్తమైతే పాక్ సైన్యం ఇరుక్కుపోవచ్చు. ఇదంతా చూస్తుంటే పాక్‌ను ఓ రక్షణ కాంట్రాక్టర్ దేశంగా మలచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.1980లలో సోవియట్?ఆఫ్ఘాన్ యుద్ధం సమయంలో కూడా పాక్, అమెరికా సూచనలతో మత ఉగ్రవాదులకు శిక్షణ కేంద్రంగా మారింది. ఇప్పుడు అదే దేశం మరోసారి విదేశీ యుద్ధాల కోసం సైన్యాన్ని అద్దెకు పెట్టడం అది

ఎంతవరకు బయటపడగలదన్న ప్రశ్నను తెస్తోంది. సౌదీతో జరిగిన ఈ రక్షణ ఒప్పందం పాకిస్తాన్ ఆర్థిక పునరుద్ధరణకు తాత్కాలిక ఉపశమనం ఇస్తుందేమో కానీ, దీని భద్రతా స్వతంత్రతను ప్రశ్నించే దశకు తీసుకువెళ్తుంది. సైనిక బలం ఒక దేశ ఆస్తి, కానీ దానిని "అద్దె వ్యవస్థ"గా మార్చడం అంతర్జాతీయ స్థాయిలో పాక్ ప్రతిష్టను దెబ్బతీసే అవకాశం ఉంది.



# కవితపై భూ కబ్జా ఆరోపణలు

**రంగారెడ్డి,తెలంగాణ దిశ:** ఆర్‌ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి జాగృతి పేరుతో రాజకీయం కాని రాజకీయం చేస్తున్న కవిత నాలుగు నెలల పాటు జనంలో ఉండేందుకు జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ సమయంలో ఆమెపై సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కవిత,ఆమె భర్త వేల కోట్ల విలువైన భూమిని కబ్జా చేశారని డాక్యుమెంట్లతో సహా కొంత మంది ఎంపీ ఈటల రాజేందర్ కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కూకట్ పల్లి ఎమ్మార్వో కార్యాలయ పరిధిలోని బాలానగర్ సమీపంలో ఎఆఖఇ కు చెందిన సర్వే నంబర్ 2010/4 భూమి లో కవిత భర్త అనిల్ , ఏవీ రెడ్డి అనే వ్యక్తులు కలిసి ఈ కబ్జా చేశారని ఈటలకు అందిన ఫిర్యాదులో ఉంది. ఈ ఏవీ రెడ్డి ముఖ్యమంత్రికి సన్నిహితుడని కూడా వారు ఆరోపించారు. ఓవర్ లాప్ భూ సర్వే నంబర్ల ఆధారంగా చేసుకొని తతంగం నడిపించారని స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమి విలువ రెండు వేల కోట్లు ఉంటుందని చెబుతున్నారు.కవిత భర్త అనిల్ పేరు మీదనే ఆ భూమి ఉంది. ఇప్పుడు అక్కడ భారీ నిర్మాణాలు చేస్తున్నారని , ఫ్లాట్స్ కట్టి అమ్మకాలు మొదలు పెట్టారని ..అసలు కవిత భర్త అనిల్ కు ఇక్కడ భూమి ఎలా వచ్చింది అన్నదానికి సమాధానం లేదని వారంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూబదిలీ జరిగిందని, దీంట్లో కవిత భర్త అనిల్ కుమార్ , ఏవీ రెడ్డి ప్రత్యక్షంగా ఉన్నారని వారు చెబుతున్నారు. 20 ఎకరాల భూమిని కాపాడాలని , ఆ ప్రభుత్వ భూముల్లో పాఠశాల , హాస్పిటల్ వంటి ప్రజోపయోగ నిర్మాణాలు జరిగేలా చూడాలని ఈటలను కోరారు. తాము అనేకసార్లు హైడ్రా కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు చెబుతున్నారు. ఈ ఆరోపణలు చిన్నవి కాదు. తెర వెనుక ఎవరూ లేకుండా..వచ్చి ఫిర్యాదు చేయరు. తన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న వ్యవహారం కాబట్టి.. సమాచారం ఉండటంతోనే ఈటల రాజేందర్ తన అనుచరులతో తనకే వినతి పత్రం ఇప్పించుకునేలా చేశారని భావిస్తున్నారు. ఈ ఆరోపణలు ప్రజల్లోకి వెళ్లడానికే ఆయనీ వ్యూహం పాటించి ఉంటారు. ఈ అంశంపై ముందు ముందు మరింత రాజకీయం జరిగే అవకాశం ఉంది.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

## వ్యవసాయ శాస్త్రవేత్త సతీష్ చంద్ర



**కమాన్‌పూర్,తెలంగాణ దిశ:** నాణ్యమైన విత్తనాలతోనే రైతుకు అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్త సతీష్ చంద్ర అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలో గల రాజాపూర్, గుండారం, గ్రామలలో 'గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం 'కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగావ్యవసాయ శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారులు కూనారం వరి రకాలపై క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా విత్తన ఉత్పత్తి క్షేత్రాలకు మెలకువలు అందించి వాటి ద్వారా ఉత్పత్తి అయినటువంటి విత్తనాలను తోటి రైతులకు ఇవ్వడం ద్వారా గ్రామాలలో విత్తన స్వయం సమృద్ధి చేయడం మంచిదని అన్నారు.దానికి గాను శాస్త్రవేత్త బెరుకుల ఏరివేత, ప్రస్తుతం పాటించవలసిన సస్యరక్షణ చర్యలుతెలియజేశారు. అదేవిధంగా రాజాపూర్ గ్రామంలో మాడిశెట్టి రమేష్ అనే రైతుకు కే ఎన్ ఎం 12510 వరి విత్తనాలను అందించడం జరిగింది. అట్టి పైరు ప్రస్తుతం ఆరోగ్యంగా పంటకోతకు అనుకూలంగా ఉంది, ఇది బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్ల తట్టుకోవడం గమనించడం జరిగింది అని పేర్కొన్నారు. అదేవిధంగా గుండారం గ్రామంలో గుర్రాల సతీష్ కి కే ఎన్ ఎం 16 38 వరి విత్తనాలను అందించడం జరిగింది అట్టి పైరు ప్రస్తుతం కోతకు సిద్ధంగా ఉంది, ఈ రెండు రకాలు కూడా మిగిలిన వారిపైర్లతో పోల్చుకున్నప్పుడు ఆరోగ్యకరంగా మరియు ఆశ జనకంగా దిగుబడులు అందించే విధంగా ఉన్నాయి అని పేర్కొన్నారు. కావున తోటి రైతులందరూ కూడా ఈ వరి పైరు అందించే దిగుబడులను గమనించి రానున్న రబీ, వానాకాలం ఇట్టి విత్తనాలను రైతులు సాగు చేయగలరని కోరుచున్నాము అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బి సతీష్ చంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఏ ఆర్ ఎస్ కూనారం, వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ కమాన్ పూర్, వ్యవసాయ విస్తరణ అధికారి అనూష మరియు రైతులు పాల్గొన్నారు.

# అన్నిమంచి శకునాలే...

**విజయవాడ,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ కు అన్నీ శుభశకునాలే. ఒకవైపు విశాఖకు ఐటి దిగ్గజ సంస్థలు వస్తున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ఒప్పందం కూడా కుదిరింది. ఇది మిగతా రాష్ట్రాల్లో కూడా చర్చకు దారితీస్తోంది. ఇంకోవైపు అమరా వతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఒకవైపు విశాఖకు ఐటి పరిశ్రమలు.. ఇంకోవైపు అమరావతికి విదేశీ పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు దుబాయ్ పర్యటనలో ఉండగా అక్కడి పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగా శోభ గ్రూప్ చైర్మన్ పిఎన్సి మీనన్ తో చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిలో అధునాతన లైబ్రరీ ఏర్పాటు కోసం 100 కోట్ల రూపాయల విరాళం ప్రకటించింది శోభ గ్రూప్ ఆఫ్ కంపెనీస్. ఇది నిజంగా అమరావతికి శుభవార్త.ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతిని నిర్మించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. నవ నగరాలను నిర్మించి ప్రపంచ పటంలో అమరావతికి చోటు కల్పించాలన్నది చంద్రబాబు లక్ష్యం. అందుకే అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రపంచం గుర్తించేలా నిర్మాణాలు చేపడుతున్నారు. అందులో భాగంగా వరల్డ్ క్లాసు లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అదే విషయాన్ని తన దుబాయ్ పర్యటనలో శోభ గ్రూప్ చైర్మన్కు చెప్పడంతో ఆయన అంగీకరించారు. 100 కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. చంద్రబాబు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు ఆహ్వానించారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి4 కార్యక్రమం గురించి కూడా ఆయనకు వివరించారు సీఎం చంద్రబాబు.అమరావతిలో 150 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ లైబ్రరీ నిర్మాణం ప్రారంభించిన 24 నెలల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. దీంతో పాటుగా రాష్ట్రంలోని 175 శాసనసభ నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీల ఏర్పాటుకు నిర్ణయించారు. కొత్త జిల్లాల ప్రాతిపదికన మోడల్ లైబ్రరీల నిర్మాణం ఉండనుంది. పెద్ద ఎత్తున దాతల సహకారంతో లైబ్రరీల ఏర్పాటుకు నిర్ణయించింది. విశాఖలో 20 కోట్ల రూపాయలతో మోడల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటుంది. అయితే అమరావతిలో మోడల్ లైబ్రరీ నిర్మాణానికి ఒక అంతర్జాతీయ సంస్థ రూ.100 కోట్లు విరాళంగా ప్రకటించడం మాత్రం ఒక రికార్డ్.

# ఘనంగా కెమిస్ట్రీ వీక్ సంబరాలు

**కరీంనగర్,తెలంగాణ దిశ:** విద్యా రంగంలో రసాయన శాస్త్రానికి చాలా విశిష్టత ఉన్నదని, రసాయన శాస్త్రం ద్వారా అనేక విషయాలను తెలుసుకోగలు గుతామని తద్వారా దైనందిన జీవిత కార్యకలాపాలను సైతం చాలా సులభంగా కొనసాగించగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ప్రిన్సిపాల్ రచయిత డాక్టర్ కెప్టెన్ బి.మధుసూదన్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాల హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన అణువులు అద్భుత రసాయన, భౌతిక ధర్మాలతో మన జీవనశైలిని సులభతరం చేస్తున్నాయని పేర్కొన్నారు. రసాయన శాస్త్రంలో అనేక పరమాణు అణువుల లోతుల్లో దాగిన రహస్యాలను అర్థం చేసుకోవాలని, ఆ విషయాలను చాలా సంగ్రహంగా, విశ్లేషణాత్మకంగా తెలుసుకున్నట్లయితే అనేక ఆవిష్కరణలకు బీజం వేయవచ్చని వారు తెలిపారు. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి రసాయన శాస్త్రంలో నూతన అధ్యాయాలకు శ్రీకారం చుట్టారని వారు చెప్పారు వైద్యం, వ్యవసాయం, శక్తి కొత్త పదార్థాల తయారీకి రసాయనశాస్త్రం చాలా దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు, ప్రధానంగా రోజువారి కార్యకలాపాలలో ఉపయోగిస్తున్నటువంటి పలు వస్తువులను ఆరోగ్య సంరక్షణకై ఉపయోగిస్తున్నటువంటి పలు ఔషధాలను సైతం రసాయన శాస్త్రం ద్వారా అభివృద్ధి పరుస్తామని వారు తెలియపరచారు కూడు, గూడు, గుడ్డ రసాయన పదార్థాలే అని, రసాయన శాస్త్రంలో పట్టు సాధింప చేయడానికి, పెంపొందించడానికి విచ్చేసినటువంటి ఆత్మీయ అతిథి డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అనువుల మధ్య బంధాలను తెలిపేది రసాయన శాస్త్రమని, వివిధ ఆకృతులను సైతం రసాయన శాస్త్రంలో మనం తెలుసుకుంటామని చాలా ఉత్సాహపరిచేటువంటి విషయాలను రసాయన శాస్త్రం ఒకటి అని గుర్తు చేశారు. గుయానా, సత్యేంద్రనాథ్ బోస్, రామకృష్ణన్, సి.వి.రామన్ తదితరులు రసాయన శాస్త్రంలో నిష్ణాతులుగా ఖ్యాతి గడించారని అనేక విషయాలను ఆవిష్కరింప చేశారని గుర్తు చేశారు.

# వైకాపాపై విమర్శలు చేసి ..ఇప్పుడు చేస్తున్నదేమిటి

## అధికార టిడిపిలో మద్యం సిండికేట్ వ్యవహారం రచ్చ



**రాజమండ్రి,తెలంగాణ దిశ:** వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా నకిలీ మద్యం విచ్చలవిడిగా విక్రయిచారని ఎండగట్టిన టిడిపి, ఇతర కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత తామేమీ తీసిపోమన్నట్టు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే నకిలీ మద్యం గుట్టురట్టు అవడంతో అధికార పార్టీ పరిస్థితి పరనింద, ఆత్మస్తుతిలా మారింది. అధికార టిడిపిలో మద్యం సిండికేట్ వ్యవహారం కలకలం రేపింది. ఈ వ్యాపారంలో కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న అక్రమ వ్యవహారాలు తాజాగా మరోసారి వెలుగులోకి వచ్చాయి. సిటీ ఎంఎల్ఎకు అత్యంత సన్నిహితులలో ఒకరైన ఆ పార్టీ సిటీ ఇన్‌ఛార్జి మజ్జి రాంబాబు సిండికేట్ సభ్యునితో మాట్లాడిన ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంభాషణలో నగరం, రూరల్‌లో మద్యం సరఫరా, అక్రమ అమ్మకాలు, పర్మిట్‌లపై సిండికేట్ నిర్ణయాలు, మద్యం బాటిల్‌పై ధరలు ఎలా పెంచాలి, బెల్ట్ షాపులు ఎలా నిర్వహించాలి, ఎక్సైజ్ అధికారులకు లంచాలు ఎలా ఇవ్వాలి, ఎవరికి ఎంత శాతం ఇవ్వాలి, ఎలా అడ్డగోలుగా అధిక ధరలకు అమ్మకాలు కొనసాగించాలి అనే అంశాలతో పాటు ఎక్సైజ్ శాఖ పోలీసులు కేసులు పెడితే సామూహికంగా ఎలా ఎదుర్కోవాలి వంటి అంశాలపై ఏకంగా బైలా రాసుకుంటామని సెలవిచ్చారు. రాజమహేంద్రవరం అర్బన్, రూరల్‌కు సంబంధించి 39 షాపు నిర్వాహకులు, యజమానులు సమావేశానికి హాజరు కావాలని ఆ సంభాషణ సారాంశం. జిల్లావ్యాప్తంగా 125 వైన్‌షాపులకు, మరో 25 బార్ అండ్ రెస్టారెంట్‌లకు దశలవారీగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన విషయం విదితమే. గడిచిన ఏడాది కాలంగా ఈ షాపులకు అనుబంధంగా బెల్ట్‌షాపులు నిర్వహించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారనేది సుస్పష్టం. ఈ అక్రమాలకు భరోసా ఇచ్చేలా అధికార పార్టీ నేత తెలపడం చర్చనీయాంశంగా మారింది. పాలక పెద్దల కనుసన్నలలోనే పాలక పెద్దల కనుసన్నల్లోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందనేది సుస్పష్టం. తాజా ఘటనతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినడం ఖాయమని తేటతెల్లమవుతోంది. ఈ నేపథ్యంలో మజ్జి రాంబాబు ఫోన్ సంభాషణ తనదు కాదంటూ సమాధానం ఇచ్చారా.. అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అదే నిజమైతే ఎవరనేది వెల్ల డించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. టిడిపి సిటీ అధ్యక్షునిగా ప్రకటిం చినప్పటికీ మజ్జి రాంబాబు ఇంకా ప్రమాణస్వీకారం చేయలేదు. నగర ఎంఎ ల్ఏకు అత్యంత సన్నిహితుడు కావడంతో ఆయనపై రాజకీయ దురుద్దేశంతో ఇటువంటి కుట్ర చేశారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. మద్యం మాఫియాతో లింకులు కలిగి ఉంటే ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందా లేదా అని ప్రశ్న తలెత్తుతోంది.మద్యం సిండికేట్ ఇష్టారాజ్యం రాజకీయ పెద్దల కనుసన్నలలోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందని సుస్పష్టం. ఈ ఉదంతంపై తొలుత మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఈ ఆడియోను బహిర్గతం చేయడంతో పాటు మరుసటి రోజు పోలీసు ఉన్నతాధికారులను కలిసి సిండికేట్ అక్రమాలపై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మజ్జి రాంబాబు సైతం మీడియా ముందుకు వచ్చి తాను మాట్లాడలేదని ఏఐ టెక్నాలజీని వినియోగించుకుని తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ వాపోయారు. తన రాజకీయ భవిష్యత్తుపై దురుద్దేశంతోనే మార్గాని భరత్ రామ్ ఇటువంటి చర్యలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. ఈ సమావేశం నిర్వహించిన హోటల్లోనే మద్యం సిండికేట్ సైతం సమావేశం అయింది. సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాము ప్రభుత్వ నిబంధనల మేరకే వ్యాపారం చేస్తు న్నామని తమను రాజకీయాల్లోకి లాగొద్దంటూ సెలవిచ్చారు.ఈ ఆడియో వెనుక ఎవరు ఉన్నారనే దానిపై ప్రభుత్వం, లేదా పోలీసుల నుంచి ఇప్పటివరకు ఎటువంటి. అధికార ప్రకటన రాలేదు. ఈ విషయమై మజ్జి రాంబాబును వివరణ కోరగా మద్యం షాపులు నష్టాల్లో కూరుకుపోతున్న నేపథ్యంలో వ్యాపార లావాదేవీలు క్షీణించాయని, ఈ నేపథ్యంలో రాజమండ్రి అర్బన్ రూరల్ ప్రాంతాల్లోని 33 షాపు యజమానులతో స్థానిక హోటల్లో సమావేశం నిర్వహిస్తున్నామని, ఆ సమావేశంలో చర్చించే అంశాలన్నీ ఫోన్‌లో వివరించామన్నారు. మద్యం వ్యాపారంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించడం సర్వసాధారణం అని రాంబాబు తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

## వ్యవసాయ శాస్త్రవేత్త సతీష్ చంద్ర



**కమాన్ పూర్,తెలంగాణ దిశ:**నాణ్యమైన విత్తనాలతోనే రైతుకు అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్త సతీష్ చంద్ర అన్నారు. కమాన్ పూర్ మండలంలో గల రాజాపూర్, గుండారం, గ్రామలలో 'గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం 'కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారులు కూనారం వరి రకాలపై క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా విత్తన ఉత్పత్తి క్షేత్రాలకు మెలకువలు అందించి వాటి ద్వారా ఉత్పత్తి అయినటువంటి విత్తనాలను తోటి రైతులకు ఇవ్వడం ద్వారా గ్రామాలలో విత్తన స్వయం సమృద్ధి చేయడం మంచిదని అన్నారు.దానికి గాను శాస్త్రవేత్త బెరుకుల ఏరివేత, ప్రస్తుతం పాటించవలసిన సస్యరక్షణ చర్యలుతెలియజేశారు.

అదేవిధంగా రాజాపూర్ గ్రామంలో మాడిశెట్టి రమేష్ అనే రైతుకు కే ఎన్ఎం 12510వరి విత్తనాలను అందించడం జరిగింది.అట్టి పైరు ప్రస్తుతం ఆరోగ్యంగా పంటకోతకు అనుకూలంగా ఉంది, ఇది బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్ల తట్టుకోవడం గమనించడం జరిగింది అని పేర్కొన్నారు. అదేవిధంగా గుండారం గ్రామంలో గుర్రాల సతీష్ కి కే ఎన్ ఎం 16 38 వరి విత్తనాలను అందించడం జరిగింది అట్టి పైరు ప్రస్తుతం కోతకు సిద్ధంగా ఉంది,

ఈ రెండు రకాలు కూడా మిగిలిన వారిపైర్లతో పోల్చుకున్నప్పుడు ఆరోగ్యకరంగా మరియు ఆశ జనకంగా దిగుబడులు అందించే విధంగా ఉన్నాయి అని పేర్కొన్నారు.కావున తోటి రైతులందరూ కూడా ఈ వరి పైరు అందించే దిగుబడులను గమనించి రానున్న రబీ, వానాకాలం ఇట్టి విత్తనాలను రైతులు సాగు చేయగలరని కోరుచున్నాము అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బి సతీష్ చంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఏ ఆర్ ఎస్ కూనారం, వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ కమాన్ పూర్, వ్యవసాయ విస్తరణ అధికారి అనూష మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎరుపు రంగు బట్టలు వేసుకోవద్దు

**అదిలాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో పులి సంచారంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. ప్రజలు ఎరుపు రంగు దుస్తులు ధరించవద్దని, ఉదయం 10 తర్వాతే బయటకు వెళ్లి, సాయంత్రం 5 లోపు ఇళ్లకు చేరాలని హెచ్చరికలు జారీ చేశారు. పులి దాడి ఘటనలు భయపెడుతుండటంతో, రైతులు, కూలీలు పొలం పనులకు వెళ్లడానికి జంకుతున్నారు. అధికారులు గస్తీ ముమ్మరం చేశారు. ప్రజలు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని పులి కనిపిస్తే.. అరవాలని సూచిస్తున్నారు.తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని జిల్లాల ప్రజలకు అటవీ శాఖ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. వారు ఎరుపు రంగు దుస్తులు ధరించవద్దని సూచించారు. అలానే ఉదయం 10 గంటల తర్వాతే బయటకు వెళ్లాలని.. సాయంత్రం 5 గంటల లోపు ఇళ్లకు చేరాలని సూచిస్తున్నారు. పలు ప్రాంతాల్లో అధికారులు రాత్రింబవళ్లు గస్తీ కాస్తున్నారు. మరి ఈ స్థాయిలో హెచ్చరికలు జారీ చేయడానికి కారణం ఏంటంటే.. ఈ పరిసర ప్రాంతాల్లో పులి సంచరించడం. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని మెట్ ఇంధాని అటవీ ప్రాంతానికి మహారాష్ట్ర సరిహద్దు నుంచి పులులు రాకపోకలు సాగిస్తున్నాయి. 2020 నుంచి ఇలా పత్తి పంట చేతికొచ్చే సమయానికి.. అటవీ ప్రాంతానికి దగ్గర ఉన్న గ్రామాల్లో పులి సంచారం కలకలం రేపుతోంది.పులి.. పశువుల మీదనే కాక.. పొలాల్లో పని చేసే కూలీల మీద కూడా దాడి చేసి చంపేస్తుంది ఈ ఏడాది ఆగస్టు 18న సిర్పూర్ (టి) రేంజి పరిధిలోకి ప్రవేశించిన పులి ఒకటి.. ఆవు మీద దాడి చేసింది. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో పులి తన ఉనికిని చాటుకుంటూనే ఉంది. ఒక వారం రోజుల నుంచి ఇది మండలంలోని గెర్రెగూడ, రాస్పెల్లి, సార్సాల పరిసరాల్లో సంచరించిన ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయి.మూడు నెలల క్రితం ఈ ప్రాంతానికి వచ్చిన పులి.. వారం రోజుల నుంచి పెంచికల్పేట్, సిర్పూర్(టి), కాగజ్నగర్ అటవీ ప్రాంతంలోని పాతసార్సాల, గెర్రెగూడ, రాస్పెల్లి గ్రామ పరిసరాల్లో సంచరిస్తోంది. పత్తి పంట చేతికి వచ్చిన వేళ.. ఇలా పులి సంచరించడం.. రైతులను భయపెడుతోంది. గతంలో దాడి చేసిన ఘటనలు గుర్తు చేసుకుంటున్న రైతులు, కూలీలు పొలం పనులకు వెళ్లడానికే భయపడుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాల్లో రేయింబవళ్లు గస్తీ కాస్తున్నారు. అటవీశాఖ అధికారులు.. రైతులు, కూలీలకు పలు సూచనలు చేస్తున్నారు. జనాలు ఎవరూ ఒంటరిగా పొలాలకు వెళ్లరాదని సూచిస్తున్నారు. పొలం పనులకు, ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు ఉదయం 10 గంటల తర్వాతే వెళ్లి, సాయంత్రం 5 గంటలలోపే ఇండ్లకు చేరుకోవాలని సూచిస్తున్నారు. అలానే ఎర్రని దుస్తులు ధరించడం వల్ల పులితో ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంది కనక.. అలంటి రంగు దుస్తులకు దూరంగా ఉండమని చెబుతున్నారు. అలానే పులి కనిపిస్తే.. వెనక్కి తిరిగి పరిగెత్తకూడదని.. పులికి మన వీపు కనిపిస్తే.. వెంబడించే ప్రమాదం ఉంది కనుక.. అలా చేయవద్దని.. పులి కనిపిస్తే పెద్దగా అరవాలని సూచించారు. ప్రమాదం ఉందని, పెద్దగా అరుపులు చేయాలని సూచిస్తున్నారు. వారం రోజులుగా తమ ప్రాంతంలో పులి సంచరిస్తోందని.. పత్తి తీసే సమయంలో ఇలా పులి సంచారం వల్ల కూలీలు పనులకు రావడానికి భయపడుతున్నారని రాస్పెల్లికి చెందిన రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం అటవీ సిబ్బంది గ్రామాల పరిసరాల్లోనే గస్తీ కాస్తున్నట్టు తెలిపారు. ఒంటరిగా ఎవరూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని అన్నారు.సుమారు 5 సంవత్సరాల క్రితం అనగా.. 2020 నవంబరు 11న చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి మీద పులి దాడి చేసి హతమార్చింది. అలానే గత సంవత్సరం అనగా 2024 నవంబర్ 29న గన్నారం గ్రామానికి లక్ష్మి అనే మహిళ చేలో పత్తి తీస్తుండగా.. పులి ఆమె మీద దాడి చేసింది.

# సినిమా..

## పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి నెట్‌ఫ్లిక్స్ ప్రత్యేక ట్రిబ్యూట్





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన సినిమా విడుదల అంటేనే ఫ్యాన్స్‌లో జోష్, థియేటర్ల వద్ద హంగామా ఏ రేంజ్‌లో ఉంటుందో మనందరికి తెలిసిందే. ఇటీవల పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన “ఓజీ” సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ యాక్షన్ ఎంటర్టైనర్ విడుదలైన తొలి రోజే ?154 కోట్ల గ్రాస్ కలెక్షన్ సాధించింది. ఇప్పటివరకు ?335 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే కాదు, తెలుగు సినీ చరిత్రలో కూడా సరికొత్త రికార్డులు నెలకొల్పింది. ఇటీవల నెట్‌ఫ్లిక్స్‌లో “ఓజీ” సినిమా స్ట్రీమింగ్ ప్రారంభమైంది. ఇక దీపావళి కానుకగా ఓటీటీ ప్లాట్‌ఫామ్ నుంచి పవన్ కళ్యాణ్‌కి ఒక అదిరిపోయే ట్రిబ్యూట్ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో పవన్ కళ్యాణ్ పెయింటింగ్‌ను దీపాలతో కళాత్మకంగా అలంకరించారు. ఇది అభిమానుల హృదయాలను తాకేలా రూపొందించబడింది. నెట్‌ఫ్లిక్స్ వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థ ఒక భారతీయ హీరోకి ఇలాంటి ట్రిబ్యూట్ ఇవ్వడం ఇదే మొదటిసారి. ఆ ఘనతను సొంతం చేసుకున్న ఏకైక స్టార్ పవన్ కళ్యాణ్ అవ్వడం గర్వకారణం. నెట్‌ఫ్లిక్స్ వీడియో చూసి పవన్ కళ్యాణ్ అభిమానులు సోషల్ మీడియాలో ఫుల్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. “ఎవ్వరికి అందదు అతని రేంజ్” అంటూ ఓజీ సినిమాలోని లిరిక్‌తో కామెంట్లు షేర్ చేస్తున్నారు. కేవలం పవన్ ఫ్యాన్స్ మాత్రమే కాదు, ఇతర హీరోల అభిమానులు కూడా ఈ క్రియేటివ్ ట్రిబ్యూట్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయ కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ, త్వరలో దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో “ఓజీ సీక్వెల్ లేదా ప్రీక్వెల్” ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది. పవర్ స్టార్ క్రేజ్ అంటే ఓ రేంజ్! థియేటర్‌లో గాని, ఓటీటీలో గాని పవన్ కళ్యాణ్ హంగామా ఓ రేంజ్‌లోనే ఉంటుంది.

## 26 ఏళ్ల వయస్సులో వర్జినిటీ కోల్పోయా..




బాలీవుడ్ దర్శకుడు కరణ్ జోహర్ వ్యక్తిగత జీవితం ఎప్పుడూ మీడియా, అభిమానులను ఆకర్షిస్తూ ఉంటుంది. ఆయన తన హావభావాల ద్వారా ఎల్లప్పుడూ వార్తల్లో నిలుస్తారు. తాజాగా కాజోల్, ట్వింకిల్ ఖన్నా నిర్వహిస్తున్న టాక్ షోకి కరణ్ జోహార్ హాజరై తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను ఓపెన్‌గా షేర్ చేశారు. ఈ షోలో జాన్వీ కపూర్.. కరణ్‌కు “నీవు ఒక నిజం, ఒక అబద్ధం చెప్పాలి. అది నిజమా? అబద్ధమా?” అని మేము డిసైడ్ చేస్తాం, కరణ్ జోహార్ తన బ్రహ్మచర్యం 26 ఏళ్ల వయసులో ముగిసిందని, అది కూడా జాన్వీ కుటుంబంలోని వ్యక్తితో అని చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. దాంతో జాన్వీ కపూర్ షాక్ అయి.. వెంటనే చెవులు, నోరు మూసుకుంది. ఆ పక్కన ఉన్న ట్వింకిల్ ఖాన్నా.. సరదాగా బోని కపూర్‌తో కాదుగా అంటూ సెటైర్ వేసింది. కరణ్ జోహార్ చెప్పిన రెండు విషయాల గురించి కాజోల్ మాట్లాడుతూ.. నీవు 26 ఏళ్లలో వర్జినిటీ కోల్పోయిన విషయం నిజమే కాని, జాన్వీ కపూర్ కుటుంబంలోని వ్యక్తితో శృంగారం జరిపారు అనే విషయం మాత్రం పూర్తిగా అబద్ధం అంటూ కాజోల్ చెప్పగా దానికి కరణ్ జోహార్ ఆసక్తికర సమాధానం చెప్పారు. మొదటిది కరెక్ట్. రెండో విషయం అబద్ధం అంటూ వివరణ ఇచ్చారు. మొత్తానికి కరణ్ కామెంట్స్ నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు కరణ్ జోహార్ చేసిన సంచలన వ్యాఖ్యలు, మరోవైపు జాన్వీ కపూర్ ఇచ్చిన ఫన్నీ రియాక్షన్ రెండు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. ఇక కరణ్ జోహార్ నిర్మాతగా, దర్శకుడిగా పలు బాలీవుడ్ చిత్రాలను నిర్మిస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. అప్పుడప్పుడు గెస్ట్ పాత్రలు పోషిస్తూ, తన బోల్డ్ పర్సనాలిటీతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటారు. ఇక టూమచ్ షో విషయానికి వస్తే.. ఇటీవల ఆలియా భట్, వరుణ్ ధావన్, చంకీ పాండే, గోవిందా లాంటి సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ షో అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతున్నది. ఈ షోను నిఖిల్ మదోక్ నిర్మించారు. ఈ రియాలిటీ షోకు మంచి స్పందన కూడా లభిస్తుంది.

## ఏంటి.. శర్వానంద్ ఇలా మారిపోయాడు..



యంగ్ హీరో శర్వానంద్ తన కెరీర్‌లో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్నాడు. ఫ్యామిలీ, యూత్‌ఫుల్ సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఇటీవల ‘మనమే’ సినిమాతో ప్రేక్షకులని పలకరించాడు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో హిట్ కాలేదు. ఇప్పుడు బౌన్స్ బ్యాక్ అవ్వాలని శర్వా ఫోకస్ పెట్టాడు. దీపావళి సందర్భంగా విడుదలైన తన కొత్త సినిమా ‘బైకర్’ టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ చిత్రానికి అభిలాష్ కన్కరా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో శర్వానంద్ ప్రొఫెషనల్ మోటార్‌సైకిల్ రేసర్‌గా కనిపించబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నిజంగా ప్రశంసనీయమైంది. ఇటీవల విడుదలైన ఫోటోషూట్ చిత్రాల్లో షర్ట్‌లెస్‌గా కనిపించిన శర్వా తన సిక్స్‌ప్యాక్ యాబ్స్‌తో అందరినీ షాక్‌కు గురి చేశాడు. సాధారణంగా “చాకొలేట్ బాయ్” ఇమేజ్‌తో ఉండే శర్వా, ఈసారి మాస్ అండ్ ఇంటెన్స్ లుక్‌తో కొత్త ఇంప్రెషన్ సృష్టించాడు. ఫ్యాన్స్ సోషల్ మీడియాలో “శర్వా లుక్ మైండ్ బ్లోయింగ్!”, “అనుకోని ట్రాన్స్‌ఫర్మేషన్!” అంటూ కామెంట్స్‌తో ముంచెత్తుతున్నారు. ఈ లుక్ కోసం శర్వానంద్ నెలల తరబడి కఠినమైన జిమ్ వర్కౌట్స్, కంట్రోల్డ్ డైట్ పాటించారని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఆ క్రమశిక్షణ, డెడికేషన్ ఫలితంగా ఈ ఫిట్ అండ్ ఫియర్స్ లుక్ వచ్చిందని ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్స్ కూడా ప్రశంసిస్తున్నారు. ఇక శర్వానంద్ నటిస్తున్న బైకర్ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తోంది. బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. జి. యువరాజ్ సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, సంగీతం: ఘిబ్రాన్, ఎడిటింగ్: అనిల్ కుమార్ పి, ఆర్ట్ డైరెక్షన్: ఏ. పన్నీర్ సెల్వం, ప్రొడక్షన్ డిజైన్: రాజీవన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్. సందీప్. శర్వానంద్ చివరిసారి సూపర్‌హిట్ అందుకున్నది “శతమానం భవతి”, “మహానుభావుడు చిత్రాలతో. ఇప్పుడు ‘బైకర్’తో మరోసారి మంచి హిట్ కొట్టాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఫస్ట్ లుక్‌తోనే పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసిన ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.

## హీరోయిన్‌గా కృష్ణ మనవరాలు..



తెలుగు సినీ పరిశ్రమలో ఘట్టమనేని కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉంది. నటశేఖర కృష్ణ వారసత్వాన్ని అందిపుచ్చుకుని సూపర్‌స్టార్‌గా ఎదిగారు మహేశ్ బాబు. ఇప్పుడు అదే కుటుంబం నుంచి మూడో తరం వారసురాలు వెండితెర అరంగేట్రానికి సిద్ధమయ్యారు. సూపర్‌స్టార్ కృష్ణ మనవరాలు, ఆయన కుమార్తె మంజుల-సంజయ్ స్వరూప్ దంపతుల కుమార్తె జాన్వి స్వరూప్ ఘట్టమనేని హీరోయిన్‌గా పరిచయం కాబోతున్నారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా ఈ వార్త వెలువడింది. మహేశ్ బాబు మేనకోడలైన జాన్వి స్వరూప్, త్వరలోనే ఓ సినిమాతో కథానాయికగా ప్రేక్షకులను పలకరించనున్నారు. ఈ సందర్భంగా ఆమెకు సోషల్ మీడియాలో పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో నటి వస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదల చేసిన ఆమె ఫొటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. పసుపు రంగు టాప్, ఆకుపచ్చ ప్యాంట్‌తో ఉన్న ఫొటోలో జాన్వి లుక్ ఫ్రెష్‌గా, ఆకట్టుకునేలా ఉంది. నిజానికి జాన్వికి నటన కొత్తేమీ కాదు. 2018లో తన తల్లి మంజుల దర్శకత్వం వహించిన ‘మనసుకు నచ్చింది’ చిత్రంలో జాన్వి ఓ చిన్న పాత్రలో కనిపించారు. అయితే, ఈసారి పూర్తిస్థాయి హీరోయిన్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. తాత, మామయ్యల బాటలో నటిగా రాణించాలని వస్తున్న జాన్వి తొలి సినిమా వివరాలు, దర్శకుడు, హీరో వంటి ఇతర విశేషాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సౌండ్ కంట్రోల్లో పెట్టుకో.. ‘అఖండ 2.. తాండవం’





నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం ‘అఖండ 2: తాండవం’. ఈ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేస్తూ శుక్రవారం దీనికి సంబంధించిన పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. ముఖ్యంగా బాలకృష్ణ చెప్పిన డైలాగ్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. “సౌండ్ కంట్రోల్లో పెట్టుకో.. ఏ సౌండ్‌కి నవ్వుతానో.. ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలీదు కొడకా.. ఊహకు కూడా అందదూ%ౌ%” అంటూ బాలయ్య తనదైన శైలిలో పవర్‌ఫుల్ వార్నింగ్ ఇవ్వడం గ్లింప్స్‌కే హైలైట్‌గా నిలిచింది.

యాక్షన్ మోడ్‌లో మొదలైన ఈ గ్లింప్స్‌లో వందలాది రౌడీల మధ్య ఒక్కడే నిలబడి ఉన్న బాలకృష్ణ.. వారిని ఒంటిచేత్తో మట్టికరిపిస్తున్న దృశ్యాలు ఆకట్టుకున్నాయి. గూండా నాయకుడికి వార్నింగ్ ఇస్తున్న సమయంలో, వెనుక నుంచి గుర్రాలతో అటాక్ చేయబోగా.. బాలయ్య ఒక్కసారిగా వెనక్కి తిరగడంతో గుర్రాలు బెదిరిపోయి వెనక్కి వెళ్లిపోవడం గ్లింప్స్‌కే ఊహించని మలుపు.

బోయపాటి శ్రీను మేకింగ్ స్టైల్, ఆయన మార్క్ యాక్షన్, మరియు బాలయ్య వ్యక్తిత్వానికి అద్దం పట్టే డైలాగ్స్ అడుగడుగునా కనిపించాయి. ఇక ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ (ఆర్.ఆర్) గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన సంగీతం ఈ గ్లింప్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది.

## వారికంటే తక్కువ రెమ్యునరేషన్ తీసుకుంటున్నా..



హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటిస్తూ ప్రేక్షకులను మైమరపించిన వారిలో ప్రియమణి ఒకరు. ఒకప్పటి హీరోయిన్ అయినప్పటికీ ఇప్పటికీ తన నటనతో ఇండస్ట్రీలో సత్తా చూపిస్తోంది. తెలుగు, హిందీ, తమిళ చిత్రాలతో పాటు వెబ్‌సిరీస్‌ల్లోనూ నటిస్తోంది. త్వరలో ‘ది ఫ్యామిలీ మ్యాన్-3’ వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఈనేపథ్యంలో.. వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న ప్రియమణి ఇండస్ట్రీలో పరిస్థితుల గురించి షాకింగ్ విషయాలు బయటపెట్టింది. పారితోషికం, షూటింగ్ టైమింగ్స్ ఇష్యూపై స్పందించింది. “నేనెప్పుడూ రెమ్యునరేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వలేదు. నాకున్న మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని దర్శక నిర్మాతలను అందుకు తగినట్లుగా పారితోషికం ఇవ్వమని అడిగేదాన్ని. చాలా సందర్భాల్లో నా తోటి నటించిన వారికంటే తక్కువ రెమ్యునరేషన్ తీసుకున్నాను. నా పాత్ర, నిడివి చూసుకొని సినిమాలను అంగీకరిస్తాను. కానీ డబ్బులు ఎంత ఇస్తున్నారనేది నేను పట్టించుకోను. ఆ పాత్రకు నేను అర్హురాలిని అని భావిస్తే మాత్రమే పారితోషికం పెంచమని డిమాండ్ చేసేదాన్ని అంతేకానీ అనవసరంగా ప్రతిసారి పారితోషికం పెంచమని కోరలేదు. ఇన్నాళ్లుగా నేను ఇండస్ట్రీలోని హీరోలకంటే నేను తక్కువ రెమ్యునరేషన్ తీసుకుంటున్నా” అని చెప్పింది. అంటే అనవసరంగా కొంతమంది సెలబ్రిటీలు పారితోషికం పెంచమని అడుగుతున్నారని చెప్పకనే చెప్పింది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215